AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY





epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 285 | మంగళవారం 25, జూన్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

## రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో
# సిఎం రేవంత్ భేటీ

- రక్షణ భూముల బదలాయింపులపై చర్చ
- ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి
- వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు వినతి
- మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ భేటీ





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఆ పర్యటనలో భాగంగా ఆయన వివిధ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను సీఎం కలిసి.. వారికి పలు విజ్ఞప్తులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను సోమవారం సాయంత్రం కలిశారు. అలాగే మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలసి పలు అంశాలపై వినతిపత్రం అందచేశారు. హైదరాబాద్ నగరంలో తరచూ తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి రేవంత్ రెడ్డి రాజ్ నాథ్ సింగ్ వద్ద ప్రస్తావించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అన్ని భూములు రక్షణ శాఖ పరిధిలో ఉండడంతో అక్కడి రోడ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోతోందని చెప్పారు. రక్షణ భూముల విషయంలో కేంద్రం ఆలోచించాలని వివరించారు. అలాగే, వరంగల్ లో ఒక సైనిక్ స్కూల్ ఏర్పాటు సహా ఇతర అంశాలను కూడా రాజ్‌నాథ్ సింగ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం కూడా ఇచ్చారు.

వార్త 2లో




## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు
### సుప్రీంను ఆశ్రయించే యోచనలో బిఆర్ఎస్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఎమ్మెల్యేలు నిబంధనలు విరుద్దంగా పార్టీ మారడంపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీంలో సవాల్ చేయాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. పార్టీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కుమార్ తదితరులు పార్టీని వీడారు. ఈ క్రమంలో వీరిపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గులాబీ పార్టీ చెబుతోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటోంది. ఈనెల 27న హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపై విచారణ జరిగింది. ప్రస్తుతం దానం నాగేందర్‌తో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్ వెళ్లనుంది.

## వికసిత్ భారత్ లక్ష్యంగా
# ముందుకు సాగుతాం

- గత పదేళ్ల అనుభవం..సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ
- 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా
- రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా
- విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి
- పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు

వివరాలు 2లో..




వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు.



## మంత్రి దామోదరతో జూడాల చర్చలు.. అసంపూర్తిగా ముగింపు...

వార్త 2లో

## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం
### ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు – సమ్మిళిత అభివృద్ధి' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు వ్యాపారాల్లో తోడ్పాటునందిస్తామని తెలిపారు. వాళ్లు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తోందని శ్రీధర్‌బాబు చెప్పారు. అందులో మహిళా పారిశ్రామికవేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. పారిశ్రామిక విధానంలో భాగంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ఏర్పాటు చేస్తామన్నారు. ఓఆర్ఆర్ లోపల ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో పరిశ్రమలు, మిగతా ప్రాంతాల్లో



వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తామని శ్రీధర్‌బాబు వివరించారు.

## జగిత్యాల అభివృద్ధి కోసమే పార్టీ మారా: ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :**

జగిత్యాల అభివృద్ధి కోసమే తాను బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. అధికార పార్టీలో ఉంటే అభివృద్ధికి అవకాశాలు ఉంటాయని అన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. జగిత్యాల నూకపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో టెలికాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతుల కోసం రూ. 80 కోట్లు కావాలని నిధుల కేటాయింపు కొరకు సీఎంను కలసానని చెప్పారు. అప్పుడే ఆయన తనను పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. మౌలిక వసతులు నియోజకవర్గర అభివృద్ధి అవసరమయ్యే నిధులు విడుదల చేస్తానని చెప్పడంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు.



## సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం బహిరంగ లేఖ రాశారు. నేతన్నలవి ఆత్మహత్యలు కాదు.. అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని చెప్పారు. ఉపాధి లేక ఉసురు తీసుకుంటున్నా ఆదుకోరా అని ప్రశ్నించారు. ఇప్పటిదాకా 10 మంది నేతన్నలు ఆత్మ బలిదానం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పది ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యలేనని అన్నారు. ఆత్మహత్య చేసుకున్న నేతన్నల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు పోతున్న పట్టింపు లేదా అని ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పదేళ్ల తర్వాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు– సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం కనపడుతోందని చెప్పారు. గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్లు ఆపేసిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన ప్రతి కార్యక్రమాన్ని వెంటనే రేవంత్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం తమపై కక్షతో నేతన్నల ప్రాణాలు బలిపెట్టవద్దని కేటీఆర్ హితవు పలికారు.



## తెలంగాణలో రహదారుల
# అభివృద్ధికి సహకరించండి
### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి



## కేజ్రీవాల్‌కు సుప్రీంలో దక్కని ఊరట

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు మరోసారి షాక్ తగిలింది. ఆయన బెయిల్‌పై సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించి ట్రయల్ కోర్టు తనకు మంజూరు చేసిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించడంపై ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 26న విచారించనున్నట్లు వెల్లడించింది. హైకోర్టు ఆదేశాలు వచ్చే వరకూ వేచి చూడాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఆయనకు మళ్లీ నిరాశే ఎదురైంది.



# మంత్రి దామోదరతో జూడాల చర్చలు

## అసంపూర్తిగా ముగింపు...సమ్మె కొనసాగింపు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ జూనియర్ డాక్టర్లు జూడాలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహంతో జూడాలు చర్చలు జరిపారు. అయితే, ఈ చర్చలు అసంపూర్తిగా ముగిశాయని జూడాలు వెల్లడించారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని, మరికొన్ని అంశాలపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆయా అంశాలపై ప్రతిపాదనలను మంత్రి ఉన్నతాధికారులకు పంపించినట్లు జూడాలు తెలిపారు. వైద్యుల భద్రత గురించి మంత్రి ఆలోచిస్తామన్నారని, స్టైఫండ్‌కు గ్రీన్‌ఛానల్‌పై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు జూడాలు తెలిపారు. సమ్మె కొనసాగింపుపై రాష్ట్రస్థాయి జూడాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, అప్పటి వరకు సమ్మె యథాతథంగా కొనసాగిస్తామని చెప్పారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ప్రతినెలా స్టైపెండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్‌లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం, వైద్యకళాశాలలో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదని, వైద్యులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలనే పలు డిమాండ్లతో జూడాలు సమ్మె చేస్తున్నారు. ఈ సమావేశంలో జూడాలు పలు డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మరి కొన్ని అంశాలపై మరోమారు చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆయా అంశాలపై ప్రపోజల్స్ ఉన్నతాధికారులకు పంపిచినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి సమ్మె యధాతథంగా కొనసాగిస్తామని జూడాలు తెలిపారు.

# తెలంగాణలో రహదారుల అభివృద్ధికి సహకరించండి

విజయవాడ 6 లేన్ల రహదారిని వెంటనే చేపట్టాలి

ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి

న్యూఢిల్లీ,

రోడ్లు, రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన 'భారత్ మాల' స్థానంలో కొత్త విధానం రాబోతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. హైదరాబాద్– విజయవాడ హైవేను 6 లైన్ల రహదారిగా మార్చాలని కోరాం. ఉప్పల్–ఘట్‌కేసర్ మధ్య రహదారి 40 శాతమే పూర్తయింది. ఈ విషయం మంత్రి వద్ద



ప్రస్తావించగా.. రహదారి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్–ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని గడ్కరీ ఆదేశించారు. మంగళవారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, భూపేంద్ర యాదవ్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరాం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాని సుస్థిర పాలన అందిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 2018 నుంచి రీజనల్ రింగ్ రోడ్ పై చర్చ జరుగుతుంది కానీ ముందుకు కదలడం లేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మర్చాలని రోజుకి 60 వేల వాహనాలు తిరుగుతాయని చెప్పారు. 17 ప్రమాద జోన్లను గుర్తించామని తెలిపారు. త్వరగా హైదరాబాద్ – విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని తెలిపారు. 16 రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారని అన్నారు. ఉప్పల్ – ఘూట్ కేసర్ ఫ్లయ్ ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రేపు కిషన్ రెడ్డిని



కలుస్తానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ – హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని చెప్పారు. ఇకపోతే తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాం.. సుస్థిర పాలన అందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మార్చాలన్నారు. రోజుకూ 60 వేల వాహనాలు తిరుగుతాయని, 370 చోట్ల ప్రమాద జోన్లను గుర్తించినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తామని, రేపు కిషన్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. భుపెంద్ర యాదవ్‌తో అటవీ పర్యావరణ అనుమతుల గురించి చర్చిస్తామన్నారు. తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరవుతునట్లు తెలిపారు. తాను అభిపవృద్ధి పనుల కోసం వచ్చానని స్పష్టం చేశారు. నేషనల్ హైవే నిధులు ఎక్కువగా తెలంగాణకు ఇవ్వాలని కోరామన్నారు.



# వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

గత పదేళ్ల అనుభవం..సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ

140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా

రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా

విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠిన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నామని, రేపటితో అత్యయిక పరిస్థితి 50 ఏళ్ల పూర్తివుతుందని, అత్యయిక పరిస్థితి ఒక మచ్చ అని, 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని మోడీ తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల పక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ పక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు. 50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలని ప్రధాని హితవు పలికారు.

# రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ

రక్షణ భూముల బదలాయింపులపై చర్చ

ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి

వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు వినతి

మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ భేటీ



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఆ పర్యటనలో భాగంగా ఆయన వివిధ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను సీఎం కలిసి.. వారికి పలు విజ్ఞప్తులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను సోమవారం సాయంత్రం కలిశారు. అలాగే మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలసి పలు అంశాలపై వినతిపత్రం అందచేశారు. హైదరాబాద్ నగరంలో తరచూ తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి రేవంత్ రెడ్డి రాజ్ నాథ్ సింగ్ వద్ద ప్రస్తావించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అన్ని భూములు రక్షణ శాఖ పరిధిలో ఉండడంతో అక్కడి రోడ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోతోందని చెప్పారు. రక్షణ భూముల విషయంలో కేంద్రం ఆలోచించాలని వివరించారు. అలాగే, వరంగల్ లో ఒక సైనిక్ స్కూల్ ఏర్పాటు సహా ఇతర అంశాలను కూడా రాజ్‌నాథ్ సింగ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం కూడా ఇచ్చారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లై ఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్‌సీఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజజప్తి చేశారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారిం చేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. రాష్ట్రంలో స్కై వేల నిర్మాణం, రక్షణ శాఖ భూముల బదలాయింపులపై రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించారు. వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున అనుమతులు పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ తో పాటుగా కొత్తగా ఎన్నికైన లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి రక్షణకు కిషన్ రెడ్డి చొరవ చూపాలి

## లేదంటే పరిరక్షణకు ఉద్యమిస్తాం: కోదండరామ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఇందిరా గాంధీ బొగ్గు తవ్వకాలను జాతీయం చేసిందని టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. సింగరేణి ఎంతో సమర్థవంతంగా బొగ్గు తవ్వకాలు చేస్తోందని అన్నారు. వేలం వేయడం కంటే సింగరేణి నుంచి ఆదాయం ఎక్కువగా వస్తుందని చెప్పారు. సింగరేణి ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటిదన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని టీజేఎస్ పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ...సింగరేణి పరిధిలో ప్రజలు ఆర్థికంగా ఎదిగారని, సామాజికమార్పుకు కారణం అయ్యిందని చెప్పారు. ఖచ్చితంగా వేలం వేయాలని సుప్రీంకోర్టు చెప్పలేదన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సింగరేణికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గనులు సింగరేణికి ఇవ్వకపోతే పదేళ్లలో సంస్థ తీవ్రంగా నష్టపోతుందని చెప్పారు. శ్రావణపల్లి గని తవ్వే ప్రాంతం అటవీ భాగం ఎక్కువగా ఉందని అన్నారు. ఇక్కడ బొగ్గు తవ్వితే గ్రామాల్లో చిచ్చు పెట్టినట్టేనని చెప్పారు. కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. కేంద్రం వినకపోతే సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధమవుతామని వార్నింగ్ ఇచ్చారు. గతంలో సింగరేణి పరిరక్షణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ లాగా పోరాటం చేస్తామన్నారు. ప్రైవేటు వారికి గనుల కేటాయింపుతో స్థానికులు ఉపాధి అవకాశాలు కోల్పోతారని కోదండరాం పేర్కొన్నారు.



# కొత్త చట్టాలపై వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కొనసాగుతున్న పోలీస్ శిక్షణ తరగతులు

వరంగల్, అక్షిత బ్యూరో:

వచ్చే నెల జులై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలపై పోలీస్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పిండంకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొత్త చట్టాలపై అవగాహన కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సెంట్రల్ జోన్ పరిధిలోని శాంతి భద్రతల విభాగానికి చెందిన పోలీస్ అధికారులతో పాటు ఇతర వివిధ విభాగాలయిన ట్రాఫిక్, సిసిస్. సిసిఆర్బి, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, సైబర్ క్రైం విభాగాలకు చెందిన పోలీస్ అధికారులకు స్థానిక ఎల్. బి కళాశాల లో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతులకు పోలీస్ అధికారులు, సిబ్బంది విడతల వారిగా హాజరువుతున్నారు.రాష్ట్ర పోలీస్ శిక్షణ కేంద్రంలో ముందుగా శిక్షణ పొందిన అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ



తరగతుల్లో పోలీస్ అధికారులకు కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలపై పై పూర్తి అవగాహన కలిగించడం జరుగుతోందని. ఈ నెల 6వ తేది నుండి ప్రాంభమైన ఈ శిక్షణ తరగతుల్లో ఇప్పటి వరకు 740 మంది పోలీస్ అధికారులు శిక్షణ పొందారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 30 ముగుస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ నాగబాబు, శాయంపేట ఎస్. ఐ దేవేందర్ ,మనీషా రెడ్డి,ట్రాఫిక్ ఎస్. ఐలు రామారావు, యుగంధర్, ఉమాకాంత్, రవి, పరుశు రాం, తో పాటు హనుమకొండ, కాజీపేట్ ట్రాఫిక్, హనుమకొండ డివిజినల్ పోలీసులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న అదికారులు





వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమం.. ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హల్ లో సోమవారంప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే, విభాగాల వింగ్ అధికారులు...హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమం.. ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

# ఖమ్మంలో చంధాల కేశవదాసు జయంతి సంధర్బంగా రెండు రాష్ట్రాల స్థాయి పధ్యగాన పోటీలు







ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో చంధాల కేశవదాసు 148 వ జయంతి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పధ్య గాన పోటీలు చందాల కేశవదాసు కళా పరిషత్ అధ్యక్షులు కొండపల్లి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.చందాల కేశవదాస్ అవధాని అపర రామదాసు తొలి తెలుగు సినీ గేయ రచయిత కనకతార బలి బంధనం వంటీ నాటకాల రచించారు.పరబ్రహ్మా పరమేశ్వర నాటక ప్రారంభ ప్రార్ధన గీత సృష్టికర్త.ఈ కార్యక్రమంలోమొదటి బహుమతి నీలం వెంకటేశ్వర్లు నాయుడు ( పల్నాడు జిల్లా ) 3,116/-రెండవ బహుమతి ఆర్ ప్రకాశం (ఖమ్మం )2, 116/-మూడవ బహుమతి ముక్తి భాస్కరరావు ( ఖమ్మం ) 1,116/- గెలుచుకున్నారు.మెదటి బహుమతి దాత వై.శివాజీ ( హైదరాబాద్)రెండవ బహుమతి దాత న్యాయవాది ఏడునూతల శ్రీనివాసరావు.మూడవ బహుమతి దాత మరీదు సైదులు (లక్మీ శ్రీనివాస నెట్ సెంటర్ )ఖమ్మం.ఈ కార్యక్రమంనకు న్యాయ నిర్ణేతలుగా ఎంవీ లక్ష్మి నారాయణ పి దత్తాత్రేయశర్మ పాలపర్తి హవీల పాల్గొన్నారు.ఈ కార్యక్రమంనకు నిర్వాహకులు యన్ సుబ్బరాజు వ్యాఖ్యత జీ రామారావు లు వ్యహరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రంగస్థల నటులు రంగాచారి గాబ్రీయెల్ లకు మరియు న్యాయవాది మీడియా కోర్డినేటర్ షేక్ లాల్ జాన్ పాషా కు చందాల కేశవదాసు కళా పరిషత్ అధ్యక్షులు కొండపల్లి జగన్ మోహన్ రావు సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో కళాకారులు దామోదర్ ఖాదర్ బాబు విజయలక్ష్మి సులేమాన్ న్యాయవాది కర్లపుడి శ్రీనివాసరావు రాజశేఖర్ తేజ లింగాల ప్రవీణ్ సంధ్యా రాణి ఇంద్ర సయ్యద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు.





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

సోమవారం నాడు శేరిలింగంపల్లి నియోజక వర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాండ్ర రామచందర్ గౌడ్, మన్నే విజయకుమార్ ముదిరాజ్ , స్టాలిన్ నగర్ కి చెందిన అందుర్ శంకర్ గౌడ్, కవిత లు నల్లగండ్ల లోని జగదీశ్వర్ గౌడ్ నివాసం లో అభిమానుల, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిన జన్మదిన వేడుకలలో పాల్గొని వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవను అంకిత భావంతో చేసే జగదీశ్వర్ గౌడ్ అభిమానుల ఆశీస్సులతో పాటూ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి

## దశలవారీగా ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి

## మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీం పట్నం, అక్షిత ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ లిమర్రి నిరంజన్ రెడ్డి , ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యమని దశలవారీగా అభివృద్ధి పథంలో ఉంచేందుకు నా శక్తి మేరకు కృషి చేస్తానని చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ నారాని మౌనిక సుధాకర్,





మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య, కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్,భవాని దేవదాస్,తులసి గారి నరసింహ,దానయ్య, అశోక్,రమేష్ ,అశోక్, నరసింహ,జంగయ్య, వెంకటయ్య,అభిబ్, కృష్ణయ్య ,జగన్,రామ్ రెడ్డి,నరసింహ,జగన్, పాల్గొన్నారు.

# వరంగల్ గాంధీ దవాఖానలో జూడాల ధర్నా



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో గాంధీ విగ్రహం వద్ద జూనియర్ డాక్టర్లు గ్రీన్ ఛానల్ విధానాన్ని అమలు చేస్తూ, ప్రధాన 8 డిమాండ్స్ వెంటనే అమలు చేయాలని ధర్నాలో పాల్గొన్న జూడాలు.

# సమస్యలను పరిష్కరించి పారదర్శకమైన పాలన అందిద్దాం- ఎమ్మెల్యే వేముల

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

ప్రజావాణిలో తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. సమస్యలను పరిష్కరించి పారదర్శకమైన పాలనను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నకిరేకల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఈ విధంగా మాట్లాడారు. ప్రజావాణి ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించేవారు.వికలాంగులు, వృద్ధులకు దూరాభారం అవుతున్నందున ఇబ్బందులు కల కలగకూడదనే లక్ష్యంతో కలెక్టర్ ప్రతి మండల కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు.ప్రతి ఒక్క అధికారి నకిరేకల్ నియోజకవర్గంలో సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. ఏ సమస్య ఇబ్బందిగా ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రజావాణిలో వచ్చినటువంటి ఫిర్యాదులను పట్టించుకోకుండా వదిలేస్తే అధికారుల పై చర్యలు తప్పవన్నారు. జర్నలిస్టులు తమకు ఇళ్ల స్థలాలను ఇప్పించాలని ప్రజావాణిలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# భీమగాని రంజిత్ కుమార్ గౌడ్ జ్ఞాపకార్థంగా చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన మిత్రులు





వలిగొండ అక్షిత ప్రతినిధి:

వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన భీమగాని రంజిత్ కుమార్ గౌడ్ కొద్దిరోజుల క్రితం అనారొగ్యంతో మరణించగా అతని జ్ఞాపకార్ధంగా స్నేహితులు గ్రామంలోని స్థానిక ప్రాధమిక పాఠశాలలో బ్యాగులు, నోట్ బుక్స్, షూలు వారి తల్లిదండ్రులు బీమగాని జంగయ్య పుష్పలత గార్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,శోభ,దమాయంతి గార్లు మరియు రంజిత్ కుమార్ గౌడ్ స్నేహితులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జన్మదినసందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల ఆశీస్సులు అందుకున్న జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు.ఏ.రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్కని వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నా రు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశిస్తూ రాష్ట్ర ముఖ్యమ ంత్రివర్యులు రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఇలానే అందుబాటులో ఉంటూ,ఆరోగ్యకరమైన జీవితం తో,నీ ప్రతి అడుగు ప్రజలకు మంచి జరిగేలా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ కి సూచించారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ఉక్రెయిన్‌లో శాంతి



ఆత్మరక్షణ పేరిట ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన దాడి ఎడతెగని యుద్ధంగా మారింది. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ తదితర నాటో కూటమి దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు, ఇతరత్రా సాయం అందిస్తున్నాయి. రష్యాకు చైనా, ఉత్తరకొరియా వంటి దాని మిత్రదేశాలు తమవంతుగా తోడ్పాటు అందిస్తున్నాయి. యుద్ధం మొదలై రెండేండ్లు దాటినా ముగింపు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌పై జరిగిన శాంతి శిఖరాగ్రసభ మిశ్రమ ఫలితాలనిచ్చింది. గత వారాంతంలో స్విట్జర్లాండ్‌లోని బర్జెన్ స్టాక్ విడిది కేంద్రంలో జరిగిన ఈ సమావేశానికి అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్ దేశాల నేతలు, అనేక ఇతర దేశాల విదేశాంగ మంత్రులు, దౌత్యాధికారులు పాల్గొన్నారు. యుద్ధంలో ప్రధాన పాత్రధారి రష్యా గానీ, మిత్రదేశమైన చైనా గానీ హాజరు కాకపోవడం గమనార్హం. పేరుకు ఇది శాంతి శిఖరాగ్ర సభ అయినప్పటికీ ఇది యుద్ధ పరిసమాప్తి కోసం ఏర్పాటైంది కాదనేది మొదటినుంచీ అందరూ భావిస్తున్నదే. కీలక అంశాలపై ఉమ్మడి దృక్పథం పేరిట సమావేశం చివరన ఓ ప్రకటన విడుదల చేశారు. అందులో ఉక్రెయిన్ అణుకేంద్రాల భద్రతపై అంతర్జాతీయ పర్యవేక్షణ, గోధుమల రవాణా నిరాటంకంగా సాగేందుకు వీలు కల్పించడం, కాందిశీకులు తిరిగి తమ ఇండ్లకు తరలివెళ్లడంలో తోడ్పాటు అందించడం అనే మూడు ప్రధాన లక్ష్యాలను పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై పశ్చిమ దేశాలకు అనుకూలమైన 82 దాకా దేశాలు సంతకాలు చేశాయి. సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన స్విస్ అధ్యక్షురాలు వయోలా ఆమ్‌హెర్డ్ దీనిని 'భారీ మెజారిటీ'గా అభివర్ణించినప్పటికీ అనేక దేశాలు సంతకం చేసేందుకు నిరాకరించడం చర్చాంశమైంది. అందులో భారత్ కూడా ఉంది. రష్యా హాజరు కాలేదనే కారణంగా భారత్ ఉమ్మడి ప్రకటనకు దూరంగా ఉండిపోయింది.రష్యాకు ఆహ్వానమే పంపకపోవడం, సమావేశాన్ని రష్యా 'వృథాప్రయాస'గా కొట్టిపారేయడం తెలిసిందే. చైనాకు సన్నిహితంగా మెలిగే పాకిస్థాన్‌కు ఆహ్వానం వెళ్లినా ఆ దేశం తిరస్కరించింది. ప్రధాన పక్షాలు లేకుండా సమస్యకు పరిష్కారం సాధ్యం కాదనేది భారత్ వాదనగా ఉన్నది. సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా తదితర దేశాలూ భారత్ బాటలోనే నడిచాయి. ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను కాపాడాలన్న అంశం కూడా సదస్సులో విభేదాలకు కారణమైంది. ఐక్యరాజ్య సమితి కమిషన్ ముందు యుద్ధనేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ సదస్సుకు హాజరుకావడం, ఉమ్మడి ప్రకటనపై సంతకం చేయడాన్ని దక్షిణాఫ్రికా ఎత్తిచూపింది. శాంతి కృషి సఫలం కావాలంటే ఇరుపక్షాలూ హాజరుకావడం, చిత్తశుద్ధితో చర్చల్లో పాల్గొని, సందర్భాన్ని బట్టి రాజీపడటం తప్పనిసరి. భారత్ అభిప్రాయం కూడా అదే.

## లోక్‌సభ నేటికి వాయిదా

### సపీకర్ పదవికి రాజీనామా చేసిన ఓం బిర్లా

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. 18వ లోక్ సభకు కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణం చేస్తుండగానే ఇండియా బ్లాక్ నాయకులు నిరసనకు దిగారు. బిజెపి నేతృత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగం ప్రతులను చేతబూని మరి నిరసన చేపట్టారు. నిరసనకు దిగిన నాయకులలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ తదితరులున్నారు. ఇదిలావుండగా, ప్రధాని నరేంద్ర మోడీ18వ లోక్ సభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ కొత్తగా ఎన్నికైన ఎంపీలతో ప్రమాణస్వీకారం చేయించారు. దీనికి ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బిజెపి ఎంపీ భర్తృహరి మహతాబ్ తో ప్రొటెం స్పీకర్ గా ప్రమాణస్వీకారం చేయించారు. కాగా ఎనిమిది సార్లు కాంగ్రెస్ ఎంపీగా ఎన్నికైన కె. సురేశ్ ను కాదని మెహతాబ్ ను ప్రొటెం స్పీకర్ గా ఎంచుకోవడంపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఇకపోతే జూన్ 26న లోక్ సభ కొత్త స్పీకర్ ను ఎన్నుకోవడం జరుగుతుంది. అప్పటి వరకు ప్రొటమ్ స్పీకరే కార్యకలాపాలను కొనసాగించనున్నారు.18వ లోక్ సభలో ఇండియా బ్లాక్ కు 234 సీట్లు, ఎన్ డిఏ కూటమికి 293 సీట్లు ఉన్నాయి. ఇకపోతే గత సభలో స్పీకర్‌గా ఉన్న ఓంబిర్లా రాజీనామా చేశారు.

## తమిళనాడు సారా మృతులపై మౌనమేల?

### కాంగ్రెస్ నేత ఖర్గేకు మంత్రి నడ్డా బహిరంగ లేఖ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

తమిళనాడులో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రజల మరణాలకు దారితీసిన కల్తీసారా దుర్ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నిస్తూ బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాశారు. తమిళనాడు కల్తీసారా దుర్ఘటన పూర్తిగా మానవ తప్పిదం వల్ల జరిగిన విషాదమని ఖర్గేకు రాసిన లేఖలో నడ్డా పేర్కొన్నారు. డిఎంకె సారథ్యంలోని అధికార ఇండియా కూటమికి, కల్తీసారా మాఫియాకు మధ్య బలమైన సంబంధాలు లేకుండా ఉండి ఉంటే 56 మంది ప్రాణాలు కాపాడి ఉండవచ్చని నడ్డా తెలిపారు. తమిళనాడులో గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన అత్యంత ఘోరమైన కల్తీసారా దుర్ఘటన అనంతరం కల్లకురిచిలోని కరుణపురం గ్రామంలో ఎగసిపడుతున్న చిత మంటలకు సంబంధించిన చిత్రాలను చూసి యావద్దేశ ఆత్మసాక్షి క్షోభించిందని నడ్డా పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాల జనాభా అధికంగా ఉన్న కరుణపురం పేదరికం, వివక్ష కారణంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఇంతటి ఘోర విపత్తు జరిగిన తర్వాత కూడా కాంగ్రెస పార్టీ మౌన ముద్ర దాల్చడం తనను దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ఆయన ఖర్దేకు రాసిన లేఖలో పేర్కొన్నారు. తమిళనాడులో ఇటీవల జరిగిన కల్తీసారా దుర్ఘటనలో 56 మంది ప్రాణాలు కోల్పోగా 159 మంది ఆగసుపత్రి పాలయ్యారు. కొన్ని అంశాల విషయంలో తాము పార్టీలకతీతంగా వ్యవహరించాలని, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల భద్రత, సంక్షేమం కూడా అందులో ఒకటని ఆయన అన్నారు. ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించేలా తమిళనాడులోని డిఎంకె సారథ్యంలోని ఇండియా కూటమి ప్రభుత్వంఐ ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ఎస్ ముత్తుసామిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని ఖర్గేను నడ్డా కోరారు. మృతుల కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారాన్ని కూడా పెంచి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

# బిజెపికి ఇక మరింత దూరం

### రాజ్యసభలో ఎలాంటి మద్దతు ఉండదు

### ఎంపిలకు దిశానిర్దేశం చేసిన నవీన్ పట్నాయక్

భువనేశ్వర్, అక్షిత ప్రతినిధి :

ఇక నుంచి బిజెపికి ఎలాంటి మద్దతు ఉండదని బిజెడి నేత, మాజీ సిఎం నవీన్ పట్నాయక్ స్పష్టం చేశారు. ఈ మేరకు రాజ్యసభ ఎంపిలకు దిశానిర్దేశం చేశారు. గతంలో బీజేపీ , ఒడిశాలోని బీజేడీ పార్టీలు సహజీవనం చేశాయి. కానీ.. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు. బీజేడీతో సంబంధాలు తెంపుకొని.. ఈసారి ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే రంగంలోకి దిగింది. సుదీర్ఘకాలం నుంచి సీఎంగా కొనసాగించిన నవీన్ పట్నాయక్‌కు బ్రేకులు వేసి.. ఆ పార్టీ అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే.. నవీన్ పట్నాయక్ తన రాజ్యసభ ఎంపీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న తరుణంలో.. బీజేపీకి మద్దతు ఇవ్వొద్దని, రాజ్యసభలో బలమైన ప్రతిపక్షంగా ఎదగాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను తగిన రీతిలో లేవనెత్తాలని చెప్పారు. సోమవారం రాజ్యసభ ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో నవీన్ పట్నాయక్ ఈమేరకు దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం బీజేడీ రాజ్యసభ ఎంపీ సస్మిత్ పాత్రా మాట్లాడుతూ.. బీజేడీ ఎంపీలు ఈసారి కేవలం రాష్ట్ర సమస్యలపై మాట్లాడటమే కాదు, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఒడిశా ప్రయోజనాలని విస్మరిస్తే ఆందోళనకు దిగాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ప్రత్యేక హోదా డిమాండ్‌తో పాటు పేలవమైన మొబైల్ కనెక్టివిటీ, మితంగా ఉన్న బ్యాంకు శాఖల సమస్యల్ని కూడా లేవనెత్తుతారని అన్నారు. బొగ్గు రాయల్టీని సవరించాలన్న ఒడిశా డిమాండ్‌ను గత 10 ఏళ్లుగా కేంద్రం విస్మరించిందని.. దీని వల్ల రాష్ట్ర ప్రజలకు సరైన వాటా దక్కకుండా పోతోందని చెప్పారు. ఇకపై తాము బీజేపీకి మద్దతు ఇవ్వమని.. ప్రతిపక్షంగానే కొనసాగుతామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంతవరకైనా వెళ్తామన్నారు. ఒడిశా డిమాండ్లను ఎన్డీఏ ప్రభుత్వం విస్మరిస్తే.. బలమైన, శక్తివంతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని తమ అధ్యక్షుడు కోరారని పేర్కొన్నారు. ఇదిలావుండగా.. రాజ్యసభలో బీజేడీ తొమ్మిది ఎంపీలను కలిగి ఉంది. అయితే.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క సీటుని కూడా గెలుచుకోలేకపోయింది. 1997లో ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ పార్టీకి ఇలాంటి పరాభావం ఎదురుకావడం ఇదే మొదటిసారి. అంతేకాదు.. 24 ఏళ్ల తర్వాత ఆ రాష్ట్రంలో బీజేడీ అధకారాన్ని కోల్పోయింది. కొన్ని సంవత్సరాల నుంచి వివిధ సమస్యలపై పార్లమెంటులో బీజేపీకి బీజేడీ మద్దతు ఇస్తూ వచ్చింది. 2019, 2024లో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాజ్యసభకు ఎన్నిక కావడానికి కూడా సహాయపడింది. కానీ.. ఇప్పుడు అలాంటి మద్దతు ఉండదని బీజేడీ తేల్చి చెప్పేసింది.

# సీనియర్‌ల కన్నా ఆమ్రపాలికే ప్రాధాన్యం

### పలు కీలక బాధ్యతల్లో ఐఎఎస్ అధికారి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:తెలంగాణ ప్రభుత్వంలో ఇప్పుడు సీనియర్ అధికారుల కన్నా ఎక్కువ పవర్ ఫుల్‌గా ఉన్న ఆఫీసర్‌గా కాట అమ్రపాలి తెరపైకి వచ్చారు. ఢిల్లీలో ఉన్న ఆమెను రాష్ట్రానికి తసీఉకుని రావడమే గాకుండా ప్రధాన పోస్టుల్లో కీలక బాధ్యతలను సిఎం రేవంత్ అప్పగించారు. తాజా బదిలీల్లో ఆమెను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా కూడా నియమించారు. ఇప్పటికే ఆమె జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్ఎండిఎ మేనేజింగ్ డైరెక్టర్ , హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్ గా కూడా ఉన్నారు. ఆయా పోస్టుల్లో కొత్తగా ఎవరికీ బాధ్యతలు ఇవ్వకపోవడంతో కీలక బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి అప్పగించారని అనుకోవచ్చు.కాట అమ్రపాలి 2010 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్. శాఖపట్నంలో జన్మించిన కాట ఆమ్రపాలి.. చెన్నై ఐఐటీ నుంచి బీటెక్, బెంగళూరు ఐఐఎం నుంచి ఎంబీఏ పూర్తి చేశారు. అనంతరం 2010 యూపీఎస్‌లో ఆలిండియా 39వ ర్యాంక్ సాధించి ఐఏఎస్ అయ్యారు. ఈ కారణంగా సొంత రాష్ట్ర క్యాడర్‌నే కేటాయించారు. అయితే ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఆమెను



తెలంగాణ క్యాడర్‌కు కేటాయించారు. 2013లో వికారాబాద్ సబ్–కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వంలో కొన్నాళ్లు వరంగల్ కలెక్టర్ గా వ్యవహరించారు. 2018 ఎన్నికల సమయంలో అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా పనిచేసిన ఆమ్రపాలి, కేంద్ర ప్రభుత్వంలోకి డిప్యూటీషన్ వెళ్లారు. తర్వాత కేంద్ర సర్వీసులకు వెళ్లారు. మొదట కేంద్ర హోం శాఖా సహాయమంత్రి కిషన్ రెడ్డికి ప్రైవేట్ సెక్రెటరీగా బాధ్యతలు నిర్వహించిన ఆమ్రపాలి, ప్రధాని డిప్యూటీ సెక్రెటరీగా పదోన్నతి పొందారు. పనిలో ఎప్పుడూ అత్యంత సమర్థవంతం ఆఫీసరుగా పేరు తెచ్చుకున్నారు. 2020 సెప్టెంబర్‌లో ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా నియమితులయ్యారు. అప్పటి నుంచి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచే వరకూ కేంద్ర సర్వీసుల్లోనే ఉన్నారు. కాంగ్రెస్ గెలిచిన తర్వాత మళ్లీ ఆమె తెలంగాణ రాష్ట్ర సర్వీసులకు వచ్చారు. తెలంగాణ క్యాడర్ కు వచ్చినప్పటి నుంచి అమ్రపాలికి కీలక పోస్టులు దక్కుతున్నాయి. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కీలకంగా ఉండేవారు. కలెక్టర్ గా ఆమె పనితీరును మెచ్చిన కేసీఆర్ సీఎం సెక్రెటరీగా నియమించుకున్నారు. దీనితోపాటు తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగానూ ఆమె బాధ్యతలు నిర్వర్తించారు. ప్రభుత్వం మారిన తర్వాత ఆమెకు ప్రాధాన్యం తగ్గింది. కాట అమ్రపాలి ప్రాధాన్యం పెరిగింది.

## కెసిఆర్‌ను, బిఆర్‌ఎస్‌ను మోసం చేసిన సంజయ్

### ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరడంపై మండిపడ్డ కొప్పుల

### ఎమ్మెల్యే ఇంటిముందు బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

జగిత్యాల,అక్షిత ప్రతినిధి :

కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మోసం చేశారని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. కష్టకాలంలో పార్టీని మోసం చేసి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరుగని వ్వమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే సంజయ్ ఇంటిని ముట్టడించాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. దిష్టి బొమ్మలను తగులబెట్టారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యమంలో పాల్గొనకున్నా ఆయనకు కేసీఆర్ పిలిచి మరీ టికెట్ ఇచ్చారు. ఎమ్మెల్సీ కవిత చంటిపిల్లాడిలా అతడిని ఊరూరు తిప్పి ఎమ్మెల్యేగా గెలిపించారు. కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేసి జగిత్యాల ప్రజలను సంజయ్ మోసం చేశాడని మండిపడ్డారు. రూ.40 కోట్లు తీసుకొని కాంగ్రెస్‌లో చేరాడని ఆరోపించారు. అధికారం కోల్పోగానే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి పార్టీని వీడటం దారుణమన్నారు. పోచారానికి కేసీఆర్ ఎంతో విలువ ఇచ్చారని గుర్తు చేశారు. వ్యక్తగత స్వార్థంతోనే పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆపాలన్నారు. ఎమ్మెల్యే సంజయ్ తన పదవికి రాజీనామా చేసి భేషరతుగా ప్రజలకు క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే జగిత్యాలలో తిరుగనివ్వమని హెచ్చరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి అన్ని విధాల లబ్దిపొంది ఎమ్మెల్యేగా గెలిచాక వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ మారడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంజయ్ దిష్టిబొమ్మలను తగులబెట్టారు. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు నిరసనగా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి ఎలాంటి సమాచారం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి సంజయ్ కుమార్ ను పార్టీలో చేర్పించుకోవడం సరికాదని తెలిపారు. ఇక నుంచి కాంగ్రెస్ పార్టీ సాధారణ కార్యకర్తగానే కొనసాగుతానని ఒక ప్రకటనలో తెలిపారు. మరోవైపు సంజయ్ చేరికపై కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆగ్రహంగా ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# కోహ్లీ, రోహిత్‌లకు గంభీర్ చెక్ పెట్టనున్నాడా..?

**అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం జరుగుతున్న టి20 వరల్డ్ కప్ తర్వాత ప్రధాన కోచ్ గా ఉన్న రాహుల్ ద్రావిడ్ పదవి కాలం అయిపోనుంది. దీంతో టీమిండియా కొత్త కోచ్ గా ఎవరు వస్తారన్న ఆసక్తి ఇప్పుడు అందరిలో ఉంది. అయితే గత కొన్ని రోజులుగా నుంచి జరుగుతున్న పరిణామాల కొద్ది.. టీమిండియా మాజీ ఆటగాడు గౌతం గంభీర్ ఈ పోస్టుకు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఇక ఇందుకు సంబంధించిన విషయాలు వరల్డ్ కప్ తర్వాత అధికార ప్రకటన చేయొచ్చని భావిస్తున్నారు. అయితే గౌతమ్ గంభీర్ ఈ కోచ్ పదవిని తీసుకోవడానికి ముందు బీసీసీఐకు కొన్ని కండిషన్స్ ముందు ఉంచాలని దానికి కూడా బిసిసిఐ పచ్చ జెండా ఊపినట్లు వివిధ ఛానల్ ద్వారా సమాచారం అందుతోంది. ప్రధానంగా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ 3 ఫార్మట్ లలో కోచ్ లతోపాటు సహాయ సిబ్బందిని కూడా ఆయనకు నచ్చిన విధంగా ఉండాలని కోరినట్లు సమాచారం. అలాగే ఒక్కసారి తాను కోచ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టుకు సంబంధించిన



ఈ విషయంలో కూడా బీసీసీఐ లేదా బయట నుంచి ఎవరు జోక్యం చేసుకోకూడదని కండిషన్ పెట్టాడట. అలాగే 2025లో జరగబోయే ఛాంపియన్ ట్రోఫీలో భాగంగా సీనియర్ ఆటగాళు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ , రవీంద్ర జడేజా, మహమ్మద్ షమీ వంటి టాప్ ప్లేయర్లను ఈ టోర్నీలో విజయం సాధించకపోతే గనక వారిని తప్పించేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకూడదని గంభీర్ కోరాడట. దీంతో వీరిని మూడు ఫార్మాట్ల నుంచి తప్పిస్తారా.. లేదంటే., కేవలం వన్డేలవరకే ఈ పరిణామం ఉంటుందా అనేది ఇంకా స్పష్టత రాలేదు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ ను దృష్టిలో ఉంచుకొని భారత బెస్ట్ టీంను సిద్ధం చేయాలని సీనియర్ ఆటగాళ్లకు అవకాశాలు ఇస్తూ.. క్రమంగా యువ ఆటగాళ్లకు కూడా జట్టులో భాగం కలిగించేలా చర్యలు చేపట్టనున్నట్టు సమాచారం. ఇక చివరగా 2027 లో జరగబోయే వన్డే ప్రపంచ కప్ ను సాధించడమే తన అసలైన లక్ష్యం అని గౌతమ్ గారు చెప్పాడు. అందుకుగాను ఇప్పుడు నుంచే తగిన ప్రణాళికలు ఉంటాయని ఆయన తెలిపాడు.. కాబట్టి తనకు పూర్తి స్వేచ్ఛ చేయాలని బిసిసిఐను కోరినట్లు సమాచారం.

# జింబాబ్వే టూర్‌కు టీమ్‌ని ప్రకటించిన బిసిసిఐ

## తెలుగు ఆటగాడు అభిషేక్ శర్మకు జట్టులో చోటు

**అక్షిత ప్రతినిధి :**

జులై నెలలో టీమిండియా జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్లో జింబాబ్వేతో మొత్తం 5 టి20 ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ లో భాగంగా సీనియర్ ఆటగాళ్లు అందరికీ బీసీసీఐ విశ్రాంతి ఇచ్చినట్టుగా కనబడుతుంది. ఋఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, సూర్య కుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, సీనియర్ బౌలర్ బుమ్రాలు అందరూ ప్రస్తుతం జరుగుతున్న టి20 ప్రపంచ కప్ లో భాగంగా బిజీగా ఉండడంతో వారికి విశ్రాంతిని ఇచ్చింది బీసీసీఐ. జులై 6న మొదటి టి20 మొదటి మ్యాచ్ జరగనుండగా జూలై 14న 5వ టి20 తో సీరియస్ ముగుస్తుంది. ఈ సిరీస్ గాను తాజాగా బీసీసీఐ టీంను ప్రకటించింది. యువ ఆటగాళ్లతో కూడిన జట్టుకు శుభమన్ గిల్ సారధ్య



బాధితులు నిర్వహించనున్నాడు. ఇక ఈ లిస్టులో ఐపీఎల్ లో సత్తా చాటిన తెలుగు ఆటగాడు అభిషేక్ శర్మతోపాటు, పరాగ్ లకు చోటును కల్పించారు.ఇక ప్రకటించిన ఆటగాళ్ల వివరాలు చూస్తే.. శుభమన్ గిల్ (%జ%), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకు సింగ్, సంజు శాంసన్ (%ఔ%), ధృవ్ జురెల్ (%ఔ%), నితీష్ రెడ్డి, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్‌పాండేలు ఉన్నారు.

# వెస్టిండీస్ ఓటమికి శాపమే కారణమా?

**అక్షిత ప్రతినిధి :**

టీ20 వరల్డ్ కప్‌లో ఆతిథ్య జట్టు వెస్టిండీస్ కథ ముగిసింది. సూపర్-8 స్టేజ్‌లోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాలంటే తప్పక గెలవాల్సిన కీలక మ్యాచ్‌లో తడబడింది. ఆంటిగ్వా వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే టోర్నీ నుంచి వెస్టిండీస్ వైదొలగడానికి ఓ శాపమే కారణమని నెట్టింట పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. క్రికెట్ చరిత్ర ప్రారంభ దశలో వెస్టిండీస్‌కు మించిన మరో బలమైన జట్టే లేదు. విండీస్‌తో ఆడాలంటే ప్రత్యర్థి జట్లు భయపడేవి. కానీ కట్ చేస్తే.. 2023 వన్డే వరల్డ్ కప్‌కు ఆడే కనీస అర్హతను కూడా వెస్టిండీస్ సాధించలేకపోయింది. ఆ తర్వాత ఆ కసితో వెస్టిండీస్ జట్టులో కీలకమార్పులు వచ్చాయి. ఫ్రాంచైజీ లీగ్‌లో మాత్రమే రెచ్చిపోతారనే పేరుండే విండీస్ ఆటగాళ్లు జట్టుగా ఒక్కటయ్యారు. తిరిగి వెస్టిండీస్ సత్తాను క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేయాలని కసితో ఆడారు. టీ20 వరల్డ్ కప్‌ను ముచ్చటగా మూడోసారి ముద్దాడాలని కసితో టోర్నీని ప్రారంభించారు. అంతేగాక సొంతమైదానంలో ప్రపంచకప్ జరుగుతుండటం విండీస్‌కు అదనపు బలంగా మారింది. అయితే అదే వెస్టిండీస్‌కు శాపంగా మారిందని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. టీ20 వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇచ్చిన ఏ జట్టూ ఇప్పటివరకు టైటిల్‌ను కైవసం చేసుకోలేదని, అదో శాపమని అంటున్నారు. రికార్డుల పరంగా చూస్తే అది నిజమే. గత ఎనిమిది టీ20 ప్రపంచకప్‌ల్లో ఆతిథ్య జట్టు ట్రోఫీని అందుకోలేదు. 2007లో దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇవ్వగా భారత్ విశ్వవిజేతగా నిలిచింది. ఇంగ్లండ్ వేదికగా జరిగిన 2009 టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ గెలిచింది. 2010 టీ20 వరల్డ్ కప్ వెస్టిండీస్‌లో జరగ్గా ఇంగ్లండ్, 2012 ప్రపంచకప్ శ్రీలంకలో జరగ్గా వెస్టిండీస్ ఛాంపియన్‌లుగా నిలిచాయి. 2014 మెగాటోర్నీకి బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వగా శ్రీలంక విజేతగా నిలిచింది. అలాగే భారత్‌లో జరిగిన 2016 టీ20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ ట్రోఫీని కైవసం చేసుకుంది. 2021లో యుఏఈ-ఒమన్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇవ్వగా ఆస్ట్రేలియా ట్రోఫీని గెలిచింది. ఇక ఆస్ట్రేలియాలో జరిగిన గత 2022 వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ టైటిల్‌ను సాధించింది. ఈ లెక్కన ఆతిథ్య జట్టు సరిగా ఆడలేదనుకుంటే పొరపాటే. 2016లో టీమిండియా గొప్పగా పోరాడింది. కానీ టైటిల్‌ను అందుకోలేకపోయింది. అందుకే ఇదో శాపమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



## జీవిత బీమా పాలసీని సరెండర్ చేయాలా?

# అమ్మేయాలా?.. ఏది చేస్తే లాభం?

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నవారు, అధిక మొత్తాల్లో ఉన్న ప్రీమియంలు చెల్లించలేకపోతున్నవారు, పాలసీ అనవసరంగా భావించినవారు.. తమ జీవిత బీమా పాలసీలను సరెండర్ చేస్తూంటారు. మరికొందరు అమ్ముతూ ఉంటారు. అయితే ఈ రెండింటిలో ఏది లాభం? నిపుణులు ఏం చెప్తున్నారు.





### ఇదీ సంగతి..

మీ జీవిత బీమా పాలసీని సరెండర్ చేయడం కన్నా.. అమ్ముకుంటే ఎక్కువ మొత్తంలో నగదును పొందగలరని నిపుణులు సూచిస్తున్నారు. పాలసీని సరెండర్ చేయడం అంటే మీ కవరేజీని రద్దు చేసుకోవడమే. మీ పాలసీ పత్రాలను తిరిగి సదరు కంపెనీకే ఇచ్చేయాల్సి ఉంటుంది. ఇందుకుగాను మీకు ఆ బీమా పాలసీని అమ్మిన సంస్థ.. వెంటనే దాని సరెండర్ విలువను చెల్లిస్తుంది. సంస్థ నిర్ణయించినదే వస్తుంది. ఎలాంటి సంప్రదింపులకు ఆస్కారం లేదు. ఈ క్రమంలో ఏవైనా చార్జీలు పడితే వాటిని ఆ మొత్తం నుంచి మినహాయించుకుంటుంది కూడా. దీంతో మీకు తక్కువ నగదు మొత్తాలు రావచ్చు.

### సెకండరీ మార్కెట్‌లో..

మీకు అనవసరంగా అనిపించిన లేదా మీరు భారంగా భావించిన మీ పాలసీని సరెండర్ చేయకుండా సెకండరీ లైఫ్ ఇన్సూరెన్స్ మార్కెట్‌లో అమ్ముకోవడానికి కూడా వీలున్నది. దీన్ని లైఫ్ ఇన్సూరెన్స్ సెటిల్మెంట్‌గా పిలుస్తారు. సరెండర్ చేస్తే మీకు త్వరితగతిన మీరు చెల్లించిన నగదు తిరిగి రావచ్చుగానీ.. అమ్ముకుంటే మాత్రం ఎక్కువ మొత్తంలో నగదును పొందే అవకాశం ఉంటుంది. ఇక అమ్ముకుంటే మీ పాలసీ ప్రీమియంలన్నీ కూడా దాన్ని కొన్నవారే చెల్లిస్తారు. అలాగే మీరు చనిపోయినప్పుడు మీ మరణానంతర ప్రయోజనాలన్నీ కూడా పాలసీని కొన్నవారికే అందుతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే పాలసీ యాజమాన్య హక్కులను మీరు అమ్ముకుంటున్నారన్నమాట.

### ఎవరు కొంటారు?

సెకండరీ మార్కెట్‌లో జీవిత బీమా పాలసీల్లో తమ నగదును పెట్టుబడిగా పెట్టే ప్రైవేట్ ఇన్వెస్టర్లు కొంటారు. అలాగే ప్రైవేట్ సెల్లర్ల నుంచి జీవిత బీమా పాలసీలను కొనే లైఫ్ సెటిల్మెంట్ కంపెనీలుంటాయి. బ్రోకర్ల ద్వారా ఈ లావాదేవీలు జరుగుతాయి. ఇక బ్యాంకులు లేదా క్రెడిట్ యూనియన్ల వంటి ఇతర ఆర్థిక సంస్థలూ కొంటాయి. కాగా, వయస్సు, ఆరోగ్య పరిస్థితులనుబట్టి కూడా పాలసీలకు సెకండరీ మార్కెట్‌లో ధరలు పలుకుతాయి. అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటుంటే మరణం సంభవించే అవకాశాలు ఎక్కువ కాబట్టి అధిక మొత్తాల్లో చెల్లించి పాలసీలను కొనేందుకు బయ్యర్లు ముందుకొస్తారని మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. అలాగే తక్కువ మొత్తాల ప్రీమియంలతో కూడిన పాలసీలున్నా.. ఆకర్షణీయ ధర లభిస్తుంది. పాలసీకున్న మరణానంతర ప్రయోజనాలనుబట్టి కూడా ధరలు పెరుగుతాయి. పాలసీ సెల్లర్లు సంప్రదింపుల ద్వారా కూడా తమ పాలసీ ధరల్ని పెంచుకోవచ్చు.

### చివరగా..

పాలసీని సరెండర్ చేయడమో లేదా అమ్ముకోవడమో అనేది పాలసీదారులకు చిట్టచివరి మార్గంగా మాత్రమే ఉండాలి. ప్రతీ చిన్న అవసరం కోసం జీవిత బీమా పాలసీలను వదులుకోరాదు. అలాగే ఆర్థిక సలహాదారులను సంప్రదిస్తే మరే ఇతర ప్రత్యామ్నాయ మార్గాలనైనా వారు సూచించగలరు. అలా నిధుల అవసరాలను తీర్చుకోవచ్చేమోనని కూడా ప్రయత్నిస్తే మంచిది. దీనివల్ల కుటుంబానికి మేలు చేసినవారు అవుతారు. మీరు లేని సమయంలో మీ వాళ్లకు భరోసా ఒక్క బీమా మాత్రమేనన్నది మరువద్దు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## పెట్టుబడుల దిశగానే..

గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు మెజారిటీ ట్రేడింగ్ సెషన్లలో లాభాలనే అందుకుని రికార్డు స్థాయిల్లో కదలాడాయి. అయితే ఆఖర్లో మదుపరులు లాభాల స్వీకరణకు దిగారు. దీంతో సూచీలు ఆల్‌టైమ్ హైల్లో స్థిరపడలేకపోయాయి. అయినప్పటికీ అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 217.13 పాయింట్లు పెరిగి 77వేల స్థాయికి ఎగువన 77,209.90 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 35.50 పాయింట్లు అందిపుచ్చుకుని 23,501.10 దగ్గర నిలిచింది. ఈ వారం సైతం సూచీలు ఓవరాల్‌గా లాభాల్లోనే కదలాడవచ్చన్న అంచనాలున్నాయి. లాభనష్టాల మధ్య కొట్టుమిట్టాడినా.. చివరకు ఓ మోస్తరు వృద్ధినే చూస్తాయన్న అభిప్రా యాలు ఎక్కువమంది నిపుణుల నుంచి వినిపిస్తున్నాయి. కాగా, మదుపరు లు అమ్మకాల ఒత్తిడిలోకి జారుకునే వీలు కూడా లేకపోలేదంటున్నారు. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు ఎప్పట్లాగే ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 23,300 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 23,600-23,800 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా అంటున్నారు.




# ఆర్‌డీలను ఉపసంహరిస్తారా? పోస్టాఫీస్ రూల్స్ ఏం చెప్తున్నాయ్

పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ)లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే.. దాని కాలపరిమితి ఐదేండ్లుంటుంది. అయితే ఈలోగా ఏదైనా అత్యవసరంగా నిధులు కావాల్సి వచ్చి సదరు ఆర్‌డీ ఖాతాను ఉపసంహరించుకోవాలంటే ఏం చేయాలి? నిబంధనలు ఎలా ఉంటాయి? వీటిని ఒక్కసారి పరిశీలిస్తే..

**మూడేండ్ల తర్వాత..**

తపాలా కార్యాలయ రికరింగ్ డిపాజిట్ ఖాతాలను.. మొదలుపెట్టిన మూడేండ్ల తర్వాత నిర్ణీత గడువు తీరకముందే ఉపసంహరించుకోవచ్చు. అంటే మూడేండ్లు పూర్తయితే ఐదేండ్లదాకా ఆగనవసరం లేదు. ఇక నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ రూల్స్ 2019 ప్రకారం ఫామ్-2లో అకౌంట్స్ ఆఫీస్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మీ ఆర్‌డీ ఖాతాను తెరిచిన పోస్టాఫీస్‌కే ఈ దరఖాస్తును 'ప్రీ మెచ్యూర్ క్లోజర్ ఆఫ్ అకౌంట్'గా అందివ్వాల్సి ఉంటుంది. అయితే అడ్వాన్స్ డిపాజిట్ చెల్లింపులుంటే వాటి కాలవ్యవధి ముగిసేదాకా ఆర్‌డీ ఖాతాను ముందస్తుగా మూసివేయలేం. కాగా, ఈ నెల 22న పోస్టాఫీస్ వెబ్‌సైట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం.. మెచ్యూరిటీకి ఒక్కరోజు ముందుగా ఖాతాను మూసేసినా దానికి పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీరేటే వర్తిస్తుంది.

# టైక్వాండో ధ్రువపత్రాలను అందజేసిన రూరల్ ఎస్సై సంతోష్ కుమార్





**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తై తైక్వాండో సమ్మర్ క్యాంపులను నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక జీనియస్ హై స్కూల్ లో, దేదీప్య స్కూల్లో టైక్వాండో సమ్మర్ క్యాంపులు నిర్వహించగా ఇందులో శిక్షణ పొందిన క్రీడాకారులకు స్థానిక భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ క్రీడాకారులకు టైక్వాండో ధ్రువపత్రాలను అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని టైక్వాండో క్రీడ నేర్చుకోవడం ద్వారా మంచి క్రమశిక్షణ తో పాటు శరీర దృఢత్వాని పొందవచ్చు టైక్వాండో క్రీడ విద్యార్థి దశ నుండి నేర్చుకోవడం ద్వారా చెడు ఆలోచనలకు లోను కాకుండా ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్ సెక్రటరీ కొండ్రెడ్డి శ్రీకాంత్, ట్రెజరర్ ఓరుగంటి రవికుమార్, తల్లిదండ్రులు రితేష్, వరప్రసాద్, నరేందర్, చిన్నం బాలేశ్వర్ వినోద్ కుమార్, మర్రి పాండు, వంగ సురేష్ పాల్గొన్నారు.

# ఈ నెల 28న వరంగల్‌లో సీఎం రేవంత్ పర్యటన



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఈ నెల 28న వరంగల్ నగరంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. నగరం అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టి సారించనున్నారు. అభివృద్ధి పనులపై ఈనెల 28న హనుమకొండ కలెక్టరేట్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. కూడా పరిధిలో చేపట్టబోయే అండర్ డ్రైనేజీ పనులతో పాటు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వరంగల్‌లోనే సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

# అత్యాచారానికి పాల్పడిన శివ ప్రసాద్ అరెస్ట్ ..డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ కు చెందిన గిరిజన మహిళపై పలుమార్లు బెదిరిస్తూ అత్యాచారానికి పాల్పడిన తల్లం శివప్రసాద్ ను సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ జెఎఫ్ సీ మేజిస్ట్రేట్ అదేశాలిచినట్టు స్థానిక డిఎస్పీ రాజశేఖర్ రాజు సోమవారం రాత్రి జారి చేసిన ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా ఆమెను అత్యాచారం ఫోటోలు చూపి భర్తకు తదితరులకు చూపుతానని బెదిరిస్తూ అత్యాచారం చేస్తూ ఉంటే భరించలేక బాధితురాలు టూ టౌన్ లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి అరెస్టు చేసినట్టు తెలిపారు. తెలిపారు. అదేవిధంగా బాధిత పంచాయతీ విషయంలో మాట్లాడుతుండగా చేయి చేసుకుని కులం పేరుతో దూషించిన సరికొండ ఋషికేశ్వర్ రాజు, తల్లాం శివప్రసాద్ లపై ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు టూ టౌన్ సిఐ పి. నాగార్జున తెలిపారు.




# ప్రహరీ గోడను తొలగించిన అధికారులు

## అక్షిత కథనానికి స్పందన







**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**

బఫర్ జోన్ లో అక్రమంగా నిర్మాణాలు, దర్జాగా బొంతపల్లి కుంట చెరువు కబ్జా అనే కథనాలు అక్షిత దినపత్రికలో ప్రచురితం కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం ఉదయం ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులతో కలిసి బొంతపల్లి కుంట చెరువు చుట్టూ ఉన్న ప్రహరీ గోడను తొలగించడం జరిగింది.ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ల పరిధిలో చెరువు కాలువలను,గృహ నిర్మాణాలు , చేపట్టొద్దు చేపట్టినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## ఇరిగేషన్ డిజి ఉషారాణి వివరణ

బొంతపల్లి కుంట చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేయించి ఎఫ్టిఎల్ హద్దురాలను పాతడం జరుగుతుంది. రెవెన్యూ అధికారులతో కలిసి బొంతపల్లి కుంటచెరున సర్వే చేయించి హద్దుల ప్రకారం ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కూల్చివేస్తామని తెలిపారు. ప్రస్తుతం అక్కడున్న బిల్డింగ్ బపర్ జోన్ లో ఉన్నట్లయితే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుంట కాలువల ఆక్రమణలు గుర్తించి వాటిని కూడా తొలగిస్తాము.

# గ్రామాల్లోనే సమస్యలకు పరిష్కారం ..కలెక్టర్ నారాయణ రెడ్డి






**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలన్న ఉద్దేశంతో మండల ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే మొదటి సోమవారం ఆయన నల్గొండ జిల్లా చింతపల్లి, నాంపల్లి మండలాల లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజావాణి కార్యక్రమం జరిగే తీరుతెన్నులను తెలుసుకోవడమే కాకుండా ,మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రజావాణి కార్యక్రమం పై మాట్లాడి సూచనలు, సలహాలు ఇచ్చారు. అంతేకాక జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి మండల ప్రజావాణి నిర్వహిస్తున్నా మన్నారు. ఎక్కడి సమస్యలకు అక్కడే పరిస్కారందొరకాలని, ప్రత్యేకించి గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలన్న ఉద్దేశ్యంతో మండల స్థాయి ప్రజావాణి చేపట్టామన్నారు. ప్రతి సోమవారం రెగ్యులర్ గా ప్రజావాణి నిర్వహించాలని,ప్రతి ఫిర్యాదును క్షున్నంగా చదవాలని, పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించాలని, లేకుంటే పిర్యాదుదారుకు స్పష్టంగా చెప్పాలన్నారు.ప్రతి సోమ వారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఆ సమావేశంలో రాబోయే వారం, నెలలో చేయాల్సిన పనులు చర్చించాలని సూచించారు.ఎన్నికల కోడ్ వల్ల రెగ్యులర్ కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిందని, సుమారు 10 నెలల తర్వాత తిరిగి పాలనపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం కలిగిందని,కొత్త ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నది తెలిపారు. ఇందులో భాగంగా ఇదివరకే ఉచితబస్సు, గృహజ్యోతి, ఆరోగ్య శ్రీ, పథకాలు అమలు చేసిందని,తక్కినవి సైతం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన కింద లబ్ది నేరుగా లబ్ధిదారుకే వెళ్ళాలని, మండల, గ్రామ స్థాయి లో రెగ్యులర్ శానిటేషన్, విద్య,వైద్యం,వ్యవసాయం తదితర కార్యక్రమాలు నిరంతరం కొనసాగలని కార్యదర్శులకు సూచించారు. ప్రజా పాలన పథకాల అమలు కు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.ప్రతి గ్రామంలో ప్రజా పాలన కింద లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ధరణి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిజమైన రైతు పట్టా కోసం ఇబ్బంది పడరాదని చెప్పారు.పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శిది ముఖ్య పాత్ర అని, ఆయా పథకాల కింద గ్రామ స్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శికి 2 నెలల్లో గ్రామం పై, భూములు అన్నింటి పై పట్టు రావాలని,గ్రామ పంచాయతీ టీమ్ చురుకుగా పని చేయాలని,టీమ్ కు గ్రామంలోని ప్రతి వ్యక్తి పై అవగాహన కలిగి ఉండాలని, గ్రామ స్థాయిలో పరిష్కారం కాని ఫిర్యాదులు మండల స్థాయికి రావాలని, గ్రామ పంచాయతీ టీమ్ బలోపేతం కావాలని,రానున్న రోజుల్లో పంచాయతీ కార్యదర్శి పాత్ర చాలా ముఖ్యమని అన్నారు.గ్రామ పంచాయతీలో మినీ కలెక్టరేట్ లాగా పని చేయాలని,ప్రతి అంశం పై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇస్తామని కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీలో జరిగే పనులు సవ్యంగా జరగాలని,ఎలాంటి ఫిర్యాదులు రావద్దని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల వద్దనుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులను తన వద్దకు పిలిపించుకుని సమస్యల పై చర్చించి చర్యలు తీసుకున్నారు. దేవరకొండ,చండూరు ఆర్ డి ఓలు శ్రీరాములు, సుబ్రహ్మణ్యం,మండల ప్రత్యేకాధికారులు డి డబ్ల్యుఓ సక్కుబా యి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాసులు,తహసీల్దార్లు, విజయకుమార్, దేవసింగ్, ఎంపిడివోలు సుజాత, మేరీ స్వర్ణకుమారి,ఎంపిపిలు భవాని,శ్వేతా రెడ్డి, ఇతర అధికారులు,తదితరులు హజరయ్యారు.

# శ్రీశైలంలో స్వామిని దర్శించుకున్న మంత్రి భట్టి

## ఎడమగట్టు అధికారులతో చర్చకు వచ్చినట్లు వెల్లడి



**నంద్యాల,అక్షిత ప్రతినిధి :**

శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారిని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు మంగళవారం దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో పెద్దిరాజు, అర్చకులు స్వాగతం పలికారు. శ్రీస్వామి అమ్మవారిని దర్శించుకుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం వెంట దర్శనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఇరు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని రుతుపవనాలు మెండుగా రావాలని కరువు, కాటకాలు లేకుండా చూడాలని పంటలు బాగా పండాలని మల్లన్నస్వామిని వేడుకున్నానని తెలిపారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం అధికారులతో విద్యుత్ ఉత్పత్తిపై చర్చించడానికి శ్రీశైలం వచ్చానని చెప్పారు. శ్రీశైలం హైడల్ పవర్ ప్రాజెక్టు చాలా ముఖ్యమైనదని, గొప్ప ప్రాజెక్టు కట్టిన ఆనాటి నాయకులు స్మరిస్తూ ధన్యవాదాలు చేశానని అన్నారు. శ్రీశైలం ఎడమగట్టు హైడల్ పవర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి కొరత లేకుండా కావలసిన చర్యలు ఇప్పటికే చేపట్టామన్నారు, భవిష్యత్తులో 2029-30 వరకు విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.







www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# కల్కిలో రోజుకో సర్‌ప్రైజ్

తెరమీదకు వచ్చిన మాళవికా నాయర్ కల్కి 2898 ఏడీ' చిత్రంలో పలు అతిథి పాత్రలున్నాయని, ఇంతకుముందు వైజయంతీ నెట్‌వర్క్ చిత్రాల్లో సందడి చేసిన కొందరు ఆ క్యారెక్టర్లు ప్లే చేస్తున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. దీనిపై చిత్ర బృందం ఇప్పటివరకూ స్పందించలేదు. కానీ, 'రిలీజ్ ట్రైలర్' లో ఓ హీరోయిన్‌ను చూపించి అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది. ఆమే మాళవిక నాయర్. గతంలో వైజయంతీ నెట్‌వర్క్ బ్యానర్‌లలో తెరకెక్కిన 'ఎవడే సుబ్రహ్మణ్యం', 'మహానటి'లోను ఆమె కీలక పాత్రలు పోషించి, మెప్పించారు. దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ మూడు చిత్రాల్లో ఆమె నటించడం విశేషం. అదే నెట్‌వర్క్‌లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే'లోనూ ఆమె సందడి చేశారు. ట్రైలర్‌లోని తన లుక్‌ని స్క్రీన్‌షాట్ తీసి, అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా మాళవిక ఆనందం వ్యక్తంచేశారు. వాటిని తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేస్తూ థ్యాంక్స్ చెప్పారు. కొన్ని రోజుల క్రితం విడుదలైన తొలి ట్రైలర్ ద్వారా ఈ సినిమాలో అలనాటి హీరోయిన్ శోభన ఉన్నారని తెలిసింది. ఆ తర్వాత చిత్ర బృందం అధికారికంగా ప్రకటిస్తూ ఆమె లుక్‌ని షేర్ చేసింది. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ ప్రత్యేక పాత్రల్లో కనిపించనున్నారని రూమర్స్ వచ్చాయి. నాగ్ అశ్విన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఎన్నో సర్‌ప్రైజ్ లుంటాయని తెలిపారు. మరి, ఆయన ఈ రోల్స్ గురించే చెప్పారా, వేరే దాని గురించా? అంటే వేచి చూడాల్సిందే. ప్రభాస్ హీరోగా రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ మూవీలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్ర ప్రసాద్, దీపికా పదుకొణె, దిశా పటానీ కీలక పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే. కాశీ, కాంప్లెక్స్, శంబల అనే మూడు ప్రపంచాల చుట్టూ తిరిగే కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది.





# కల్కి ట్రైలర్ చూసి రామ్ ఫిదా


మరో 5 రోజుల్లో ప్రభాస్ కల్కి సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మేకర్స్ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ రిలీజ్ ట్రైలర్‌లో ఓ కొత్తలోకాన్ని ఆవిష్కరించాడు దర్శకుడు నాగ్‌అశ్విన్. ఇప్పటివరకూ వచ్చిన భారతీయ సినిమాలన్నీ ఒకెత్తు.. 'కల్కి 2898' ఒకెత్తు అనేలా ఉంది ఈ కొత్త ట్రైలర్.అయితే ఈ ట్రైలర్ చూసిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫిదా అవ్వడంతో పాటు ప్రశంసల వర్షం కురిపించాడు. అలాగే నెటిజన్లకు ఈ ట్రైలర్‌పై ఒక టాస్క్‌ను ఇస్తూ.. ఒక పజిల్‌ను పోస్ట్ చేశాడు. ఒక సెంటెన్స్ ఇచ్చి అందులో కొన్ని లెటర్స్‌ను మిస్ చేశాడు. ఈ పజిల్‌ను ఎవరైతే ముందుగా ఫిల్ చేస్తారో వాళ్లకి లక్ష రూపాయలను బహుమతిగా ఇస్తానని చెప్పాడు.





# రామోజీలో అనుష్క ఘాటి మూవీ షూటింగ్

కథానాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు కేరాఫ్ స్వీటీ అనుష్క. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా బలమైన పాత్రలు, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో మెప్పించి తెలుగునాట అద్భుతమైన గుర్తింపు పొందారు. గత ఏడాది 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తాజాగా క్రిష్ దర్శకత్వంలో ఆమె 'ఘాటి' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది.అనుష్క, విక్రమ్ తదితరులపై మార్కెట్ నేపథ్యంలో సాగే పాటను చిత్రీకరిస్తున్నారు. రాజు సుందరం నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. అంతే కాదు కీలక సన్నివేశాల చిత్రీకరణకు కూడా దర్శకుడు ఎ÷-లాన చేస్తున్నారు. ఇటీవలే 'కథనార్..' చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది అనుష్క. ఈ సినిమా కూడా చిత్రీకరణ దశలో ఉంది.



# సోనాక్షి ఇంట పెళ్లి సందడి

బాలీవుడ్ నటులు సోనాక్షి సిన్హా జహీర్ ఇక్బాల్ పెళ్లి చేసుకోబోతున్నారంటూ ఇటీవల జోరుగా ప్రచారం సాగిన సంగతి తెలిసిందే. ఆ రూమర్స్‌పై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. బాలీవుడ్ వర్గాల సమాచారం మేరకు.. సోనాక్షి- ఇక్బాల్‌ల వివాహం ఆదివారం జరగనుందని తెలిసింది. ఈ నేపథ్యంలో ముంబయిలోని సోనాక్షి ఇంట నిర్వహించిన మెహందీ వేడుక ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఆ ఫంక్షన్‌కు ఇరు కుటుంబాలు, కొద్దిమంది అతిథులు హాజరైనట్టు సమాచారం.

## ప్రజా వాణి ఫిర్యాదులను పరిష్కరించాలి..ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సమన్వయంతో పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. సోమవారం స్థానిక మీటింగ్ హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు నందిపాడు బైపాస్ నుంచి రాజా రైస్ మిల్ వరకు రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన చేపట్టాలని కోరుతూ వార్డు కౌన్సిలర్ సాదేఖా బేగం ఖాదర్ ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. రోడ్డు వెడల్పు పనులు ఏడు నెలల నుంచి నిలిపివేశారని 28వ వార్డు కాలనీ వాసులు పట్టణ ప్రజలకు నందిపాడు బైపాస్ రోడ్డు వరకు ఈ రహదారి వెంట వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల అసౌక్యారాన్ని గుర్తించి రోడ్డు వెడల్పు పనులు వెంటనే చేపట్టాలని కోరారు. మిర్యాలగూడ హనుమాన్ పేట 10,22,23,34, వార్డులలో మేజర్ డ్రైనేజీ లోకి రైస్ మిల్లుల నుండి వెలువడే కలుషిత నీరు చేరి భూగర్భ జలాలు కలుషితమై విషపు నీరు చేరడం వల్ల, డ్రైనేజీ లో చెత్త చేరి దుర్గంద వాసన వల్ల ప్రజలందరికి అనారోగ్యం పాలు అగుచున్నారని స్థానిక కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు, కొత్త పెంక్షన్ లు వెంటనే ఇచ్చేందుకు చర్యలు గైకొనాలని, నూతన సిసి రోడ్లు, పట్టణంలో అన్ని వార్డులలో లోవోల్టేజ్ సమస్యను, ముఖ్యంగా కోతులు, కుక్కల సమస్య ను పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్, పోరెడ్డి శ్రీను మేడి నవీన్,కొక్కు రాంబాబు, కృష్ణ లు ఫిర్యాదు చేశారు. హనుమాన్ పేట నుండి సాగర్ రోడ్డు వరకు ఓపెన్ కాలువ ఉందో దాంతో చెత్త చెదారంతో నిండిపోయి దుర్వాసన, దోమలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి సమస్యను తొందరగా పరిష్కరించాలని సాయిబాబా టెంపుల్ నుండి సాలార్ మసీద్ వరకు కాల్వ నిర్మించాలని కోరుతూ ప్రజావాణిలో 23వ వార్డు కౌన్సిలర్ ఇలియాస్ ఖాన్ ఫిర్యాదు చేశారు. 28వ వార్డు నందిపాడు బైపాస్ నుంచి రాజా రైస్ మిల్ వరకు రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన చేపట్టాలని కోరుతూ వార్డు కౌన్సిలర్ సాదేఖా బేగం ఖాదర్ ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. రోడ్డు వెడల్పు పనులు ఏడు నెలల నుంచి నిలిపివేశారని 28వ వార్డు కాలనీ వాసులు పట్టణ ప్రజలకు నందిపాడు బైపాస్ రోడ్డు వరకు ఈ రహదారి వెంట వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల అసౌక్యారాన్ని గుర్తించి రోడ్డు వెడల్పు పనులు వెంటనే చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ ఎండీ.యూసుఫ్, టీపిఓ సోమయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ డి.కల్యాణిలు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువ చేసేందుకే ప్రజావాణి








**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పాలనను ప్రజలకు చేరువ చేసే యత్నమే ప్రజావాణి అని మిర్యాలగూడ ఎగ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా తీసుకున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వేములపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో పాల్గొని మండల స్థాయి అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని హైదారాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. గతంలో ప్రజావాణి కార్యక్రమం వారంలో ఒకరోజు సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించేవారని ప్రజలు అక్కడివరకు వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశంతో ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండేలా మండల కార్యాలయంలోనే ప్రతీ సోమవారం మండల స్థాయి ఉన్నతాధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే అధికారులు కూడా దరఖాస్తులు స్వీకరించిన వెంటనే వారి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి నూకల సరళ హ్యానుమంతరెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, శారద, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేశా రవి, సిడిపిఓ ఆర్.మమత, ఎంఎఓ గుర్రం సరిత, ఎంఈఓ బాలాజీనాయక్, ఎఈలు ఆదినారాయణ, మౌనిక, కిషన్లాల్, మండల ఉన్నత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి ఎమ్మెల్యే వస్తున్నారని తెలుసుకున్న ఎంపిపి నూకల సరళ సమావేశం నుండి బయటకు వచ్చి ఎంపిపి ఛాంబర్ లో కూర్చున్నారు. ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించకుండా ఉంటున్నారని అందుకు తాను ఆయన పాల్గొనే సమావేశాల్లో పాల్గొన బోనని ఎంపిపి సరళ వివరణ ఇచ్చారు.

## ప్రజావాణి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు




**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ మండల కేంద్రంలో ని రైతు వేదికలో ఏర్పాటు చేసి ఉదయం.10.30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పిర్యాదుల స్వికరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమాని పరిశీలన నిమిత్తం శ్రీ జే.శ్రీనివాస్ అదనపు రెవిన్యూ కలెక్టర్ హాజరై దరఖాస్తుల స్వీకరణ రిజిష్టర్ మరియు ఆన్లైన్ పక్రియ పరిశీలన జరిపి సంతృప్తి వ్యక్త పరిచారు అలాగే ప్రజావాణి దరఖాస్తులు ప్రతి సోమవారం ఉదయం.10.30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మండల కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణ చెయ్యడం జరుగుతుందని తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఇట్టి ప్రజావాణి కార్యక్రమమునకు ఎమ్ ఎస్ ఓ పి.శ్రీకాంత్,ఎంపీడీవో కరుణాకర్ రావు,తహశీల్దార్ ఎస్ సురేష్,మాట్లాడుతూ ఇట్టి ప్రజావాణి కార్యక్రమములో మొత్తం.232 దరఖాస్తులు రాగా అందులో 169 రెవిన్యూ శాఖకు చెందినవి కాగా మిగిలిన 69 మిగతా శాఖకు చెందినవనీ ఇట్టి దరఖాస్తులు పరిశీలన జరిపి తదుపరి చర్యలు ఈ వారంలో పరిష్కరించబడునని తెలియచేశారు ఈ కార్యక్రమములో ఎంపీఓ,మండల వైద్య అధికారి,ఏవో తదితర మండల అధికారులు అట్లాగే అందరూ పంచాయతీ కార్యదర్శులు హాజరు అవ్వటం జరిగింది.

## మిస్టరీ వీడిన మిస్సింగ్ కేసు





**అక్షిత న్యూస్ ఘట్కేసర్ జూన్24**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్ డంపింగ్ యార్డ్లో సోమవారం శవమై తేలాడు. ఈ నెల 17న ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహేష్ ఆ తర్వాత ఇంటికి రాలేదు. దీంతో ఆయన సోదరుడు విఠల్ ఘట్కేసర్ పోలీసులకు మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేపట్టారు అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది డీసీపీ చక్రపాణి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన నిందితుడు ప్రవీణ్ , చిన్నా వెల్లడించిన ఆధారంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ డంపింగ్ యార్డ్లో మృతదేహాన్ని పాతిపెట్టినట్లు తెలిసింది. దీంతో జేసీబీ సాయంతో సోమవారం మృతదేహాన్ని బయటకు తీశారు. హత్యకు ముందు మహేష్ను ఓ గదిలో బంధించి చిత్రహింసలకు గురి చేసినట్లు తేలింది చిన్నా, ప్రవీణ్ ఆర్థికలావాదేవిలే కారణం తో మహేష్ ను చంపడం జరిగిందని డిసిపి తెలియజేశారు..

## న్యాక్ కింద కన్స్ట్రక్షన్ టెక్నాలజీ పై నిరుద్యోగ యువకులకు, భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ కోసం భవనం కేటాయింపు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఏడీ పీ. అశోక్, న్యాక్ కింద కన్స్ట్రక్షన్ రిసోర్సెస్, టెక్నాలజీస్, మెథడాలజీస్ పై నిరుద్యోగ యువకులకు, భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ ఇచ్చేందుకు గాను భవనం కేటాయింపుగు%జ% కొరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఓ భవనాన్ని కేటాయించాలని కోరారు.

## అనాధ విద్యార్థి ఉన్నత చదువులకై ఆర్థిక సహాయం

**చేర్యాల,జూన్ 24 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబం అయినా స్వామి- లక్ష్మి దంపతులకు చెందిన కుమార్తె ఐశ్వర్య, జనగాం లోని ఏబీవీ కాలేజ్ లో ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతుంది. తండ్రి స్వామి రెండు సంవత్సరాల క్రితం మరణించగా, తల్లి లక్ష్మి ఆర్థిక ఇబ్బందుల్లో ఉందనే విషయాన్నీ, గ్రామ పాఠశాల హెచ్ఎం కిష్టయ్య ఇటీవల ఉపాధ్యాయులు, సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ దృష్టికి తీసుకు రాగ, స్పందించి ఈ విషయాన్ని మంద భాస్కర్ రెడ్డి, స్నేహ దంపతుల హైదరాబాద్ వారికి తెలుపగ, అమ్మాయి తన ఉన్నత విద్య చదివేంతవరకు బాధ్యత తీసుకుంటామని తెలిపారు.ఈ సంవత్సరం ఫీజు 35000, వేల రూపాయలు చెల్లించ డానికి ప్రిన్సిపాల్ తో మాట్లాడి అందజేస్తున్నారు. ఈ సందర్భంగా అందె విజయ్ కుమార్ దంపతులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో తమతో కలిసి పని చేయడానికి ముందుకు వచ్చిన స్నేహ దంపతులను అభినందించారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంకు బండి పై నిర్మించాలి....

### గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పాపన్న గౌడ్ జయంతి ఆగస్టు18వ రోజు వరకు ట్యాంక్ బండ్ పై శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పాలి... గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ..రాష్ట్ర ప్రభుత్వానికి మనవి..నేడు గౌడ ఐక్య సాధన సమితి స్టీరింగ్ కమిటీ సమావేశం గౌడ ఐక్య సాధన సమితి కార్యనిర్వాహకులు బబ్బురి బిక్షపతి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాలనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ట్యాంక్ బండ్ పై తెలంగాణ విప్లవకారుడు తొలి తెలుగు చక్రవర్తి సర్ధార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అనే హామీని నెరవేర్చి ట్యాంక్ బండ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పలి. కాంగ్రెస్ఎన్నికల హామిలో బాగంగా పాపన్న నడయాడిన నేల జనగామ జిల్లాకు శ్రీ శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లాగా నామకరణం కోసం వెంటనే తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేయాలి.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మనవి. గౌడుల ఆత్మా గౌరవ ప్రతీక అయినా హైదరాబాద్ నడిబొడ్డున నెక్లేస్ రోడ్డు లో ఏర్పాటు చేసిన నిరా -కేఫ్ ని ప్రభుత్వం సమాచార పర్యాటక శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేస్తూ కేఫ్ ని అభివృద్ధి బాటలో నడిపించాటానికి చొరవ చూపాలి. పాపన్న కోట అయిన గోల్కొండ కోటలో కొందరు అక్రమార్కులు స్థలాలు కబ్జా చేయటానికి ప్రయత్నం చేస్తున్నాయి దాన్ని నివారణ చేస్తుకోట భూములు కాపాడుతూ వాటికి రక్షణ కల్పించాలి. తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి ఆధ్వర్యంలో గత 10 సంవత్సర కాలంలో ఎంతో వైభవంగా గోల్కొండ కోటలో ఎల్లమ్మ తల్లికి నిర్వహిస్తున్నా నిర్వహిస్తున్న కల్లు సాక, బోనాలను 11 వ సారి కూడా అన్ని గౌడ సంఘాలు బహుజన కులాలు విజయవంతం చేయాలని మనవి. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి మహిళా గౌరవ అధ్యక్షురాలు బింగి ఇందిరా గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పంజాల నర్సింహా గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మేన రాజు గౌడ్, గౌడఐక్య సాధన సమితి ముఖ్య యువ నాయకుడు తాళ్ల పల్లి లింగయ్య గౌడ్ , గౌడ ఐక్య సాధన సమితి ముఖ్యరాష్ట్ర నాయకుడు బాయికాడి ఈశ్వరయ్య గౌడ్,గౌడ ఐక్య సాధన సమితి యాదాద్రి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుద్దుల ఆంజనేయులు గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలెల బాలక్రిష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## విదేశీ పర్యటనకు వెళ్లి... స్వదేశీ పర్యటనకు వస్తున్న ఎమ్మెల్యే పల్లాకు శంషాబాద్ ఎయిర్పోర్టులో....ఘన స్వాగతం పలికిన బచ్చన్నపేట నాయకులు....

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం రోజు విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా వారిని శంషాబాద్ విమానాశ్రయంలో ఎమ్మెల్యేకు జనగామ జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి , వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ కుమార్ రెడ్డి , బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి , మాజీ జెడ్పిటిసి స్వప్న సాగర్ గౌడ్ , కట్కూర్ సర్పంచ్ మాజీ సర్పంచ్ సునీత రాజు గౌడ్ , పిఎసిఎస్ డైరెక్టర్ బాలచందర్ , కేసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మన ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 25 జూన్ 2024
పేజీలు : 8



## ఖమ్మం భవిష్య మెడికల్ అకాడమి ప్రభంజనం



వార్త 8లో

# బాల్యం తొలి బడి అంగన్ వాడీ

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



**వేములపల్లి, అక్షిత న్యూస్ :**

చిన్నారుల మొదటి బడి అంగన్ వాడిలో టీచర్లు చిన్నారులకు మొదటి గురువుగా విద్యాబుద్ధులు నేర్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అం గన్వాడి కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ...మిగతా 2లో



## ప్రభుత్వం సేకరించిన భూములను ఇండ్ల స్థలాలకు కేటాయించాలి

వార్త 8లో



## నీట్ పరీక్షలో జరిగిన అవకతవక పై సిట్టింగ్ జడ్జ్ చేత విచారణ చేయించాలి

వార్త 8లో



## విద్యార్థుల రక్తం తాగుతున్న స్కూల్ విద్యాసంస్థలు

– పల్లగొర్ల మోదీరాందేవ్

పర్మిషన్ లేని చౌటుప్పల్ శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేసిన అధికారులు

వార్త 2లో

# ప్రజావాణిని పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండల పరిధిలోని మండల పరిషత్ హాలు, రైతు వేదికలో సోమవారం ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్ పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ రిజిస్ట్రేషన్, ఆన్లైన్ ప్రక్రియ పరిశీలన జరిపి సంతృప్తి వ్యక్త పరిచారు అలాగే ప్రజావాణి దరఖాస్తులు ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మండల కేంద్రంలో దరఖాస్తులు స్వీకరణ చేయడం జరుగుతుందని తగు సూచనలు చేశారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు వెంకట్రెడ్డి, పి.శ్రీకాంత్ తహసిల్దార్లు ఎన్.హరిబాబు, సురేష్, జవహర్, ఎంపిడిఓలు శేషగిరిశర్మ, కృష్ణమూర్తి, కరుణాకర్ రావు పాల్గొన్నారు. అడవిదేవులపల్లి మండలంలో ప్రజావాణి కార్యక్రమంలో 232 దరఖాస్తులు రాగా అందులో 163 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు చెందినవి కాగా మిగిలిన 69 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందినవని దరఖాస్తులు పరిశీలన జరిపి తదుపరి చర్యలు వారంలో





పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## అర్హులైన ప్రతి విద్యార్థి న్యాయం చేయాలి

వార్త 8లో

# బాల్యం తొలి బడి అంగన్ వాడీ





(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పాట పాటలతో కూడిన విద్యను అందించడం కాకుండా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను శాలువా కప్పి సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, ఎంపిటిసిలు చల్లబట్ల చైతన్య ప్రణీత్ రెడ్డి, పల్లా వీరయ్య, పిఎసిఎస్ఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, సిడిపిఓ చంద్రకళ అంగన్వాడి సూపర్ వైజర్ సునీత, మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచులు నాగవల్లి మధు, రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గంజి శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్ తో పాటు అంగన్వాడి సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులందరూ సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో పనిచేయాలి...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అధికారులందరూ సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.సోమవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రజావాణి దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రధానంగా సీఎం ప్రజావాణి దరఖాస్తుల కింద జిల్లాకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికై అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కువగా రెవెన్యూ శాఖకు చెందినవే అని, వాటిని త్వరగా పరిష్కరించి, మండలాల వారీగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు.అదే విధంగా జిల్లాకు చెందినవి మొత్తం (7) ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించే ఏజెన్సీలు ఉన్నాయని, వాటికి సంబంధించి అన్ని శాఖల వారీగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెందిన ఈపీఎఫ్, జీతాలు, ఈఎస్ఐ వంటివి సరైన సమయానికి అందుతున్నాయా అనేది పర్యవేక్షించి, రెండు రోజుల్లోగా నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు.అలాగే అధికారులందరూ ప్రతిరోజూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, అటెండెన్స్ సరైన విధంగా నిర్వహించాలని, ఫీల్డ్ పర్యవేక్షణకు వెళ్తే, రిజిస్టర్ లలో నమోదు చేయాలని సూచించారు.

# విద్యార్థుల రక్తం తాగుతున్న స్కూల్ విద్యాసంస్థలు





### – పల్లగొర్ల మోదీరాందేవ్

### పర్మిషన్ లేని చౌటుప్పల్ శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేసిన అధికారులు

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

చౌటుప్పల్ విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాట లాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు బీసీ సంఘం నాయకులు చౌటుప్పల్ టౌన్ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ కు పర్మిషన్ లేకుండా బుక్కుల అమ్ముతూ క్లాసులు నిర్వహిస్తున్నారు అడ్మిషన్ల పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచెల్లి 10000 వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఈ విషయాన్ని బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలుసుకొని పర్మిషన్ లేకుండా బుక్కులు ఎలా అమ్ముతున్నారని అడుగుతే శ్రీ చైతన్య విద్యాసంస్థల మనుషులు బిసి సంఘం నాయకులకు పై విద్యార్థిల తల్లిదండ్రులపై దాడికి దిగడంతో ఘర్షణ వాతావరణం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు వారిలో విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ బీసీ విద్యార్థి సంఘం మహిళ స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకుపోయారు డిఈఓ నారాయణరెడ్డి బీసీ సంఘం విషయం తెలియజేస్తే ఎంఈఓ నాగేశ్వర్ రెడ్డి పంపి శ్రీ చైతన్య స్కూల్ కు సీల్ విధించడం జరిగింది.బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు పేదల సొమ్మును 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు.అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం మహిళా స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట నాగరాజు ముదిరాజ్, సురేందర్, విష్ణుమూర్తి, మల్లేశ్వరి, మానస,తదితరులు పాల్గొన్నారు.



# అక్షిత ఎఫెక్ట్

## స్పందించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు...



# కబ్జా కోరల్లో అబ్దుల్ మియా కుంట కనుమరుగు..

శంబిపూర్ లో కుంట ఎఫ్ టి ఎల్ ను చెర పట్టిన కేటుగాళ్లు.. ప్రధాన రహదారికి అనుకోని ఉండడమే కబ్జాదారుల

కన్ను పడింది కుంట పై..

మొద్దు నిద్రలో ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు..

మేడ్చల్, అక్షిత బ్యూరో :

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోచెరువుల కుంటలు కట్టు కాలువలు సైతం కానరాకుంట కబ్జార్దారుల చేతుల్లో దాహానికి బలైపోతున్నాయి ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల పరివేక్షణ లోపం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా. ఉంది సామెతగా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రలో ఉండడం గమనార్హం..? శంబిపూర్ గ్రామం.ప్రధాన రహదారికి అనుకొని ఉన్న అబ్దుల్ మియా కుంట సర్వేనెంబర్ 142 విస్తీరణ 2 ఎకరాల 20 గుంటలు కుంట ఎఫ్ టి ఎల్ లో కబ్జా దర్జాగా నిర్మాణాలు జరుగుతున్న అటువైపు ...

పోతున్నాయి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లలో పనులు జరుగుతున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు.ఏది ఏమైనా అబ్దుల్ మియా కుంటను పరిశీలన చేసి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో నిర్మాణాలు జరగకుండా కబ్జాదారుల పై చర్యలు తీసుకొని కుంటను రక్షించవలసిందిగా శంబిపూర్ ప్రజలు కోరుతున్నారు..

### కబ్జా కోరల్లో అబ్దుల్ మియా కుంట కనుమరుగు. అనే అక్షిత వార్త కథనానికి. కదిలిన మూడు శాఖలు...

### శంబిపూర్ లో కుంట ఎఫ్ టి ఎల్ ను చెర పట్టిన కేటుగాళ్లు...

### కుంటలో నిర్మాణం చేపట్టిన స్థలం మార్కెట్ విలువ సుమారుగా. రెండు కోట్ల వరకు ఈ.స్థలాన్ని కాపాడిన రెవెన్యూ అధికారులు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోచెరువుల కుంటలు కట్టు కాలువలు సైతం కానరాకుంట కబ్జార్దారుల చేతుల్లో దాహానికి బలైపోతున్నాయి ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల పరివేక్షణ లోపం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా. ఉంది సామెతగా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రలో ఉండడం గమనార్హం..? శంబిపూర్ గ్రామం.ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న అబ్దుల్ మియా కుంట సర్వేనెంబర్ 142 విస్తీరణ 2 ఎకరాల 20 గుంటలు కుంట





ఎఫ్ టి ఎల్ లో కబ్జా దర్జాగా నిర్మాణాలు జరుగుతున్న అటువైపు చూడకపోవడం ఏమిటని. కబ్జాదారులతో అధికారులు ములాకత్ అయినట్టేనా.?. అనే అక్షిత జాతీయ దినపత్రిక లో వచ్చిన వార్త కథనానికి స్పందించిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పరిశీలన చేసి ఎఫ్ టి ఎల్ లో నిర్మాణాలు గండి మైసమ్మ మండల తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి సిబ్బంది కలిసి జెసిబి సాయంతో కూల్చివేతలు చేపట్టారు. చెరువులు కుంటలలో ఎఫ్ టి ఎల్ లో బఫర్ జూన్ లో కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడితే సహించేది లేదు కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి ఇరిగేషన్ అధికారి నికిత హెచ్చరించారు..అక్షిత జాతీయ దినపత్రిక అబ్దుల్ మియా కుంట పై వార్తా కథనాన్ని స్పందించిన అధికారులకు అక్షిత యజమాన్యాని కి శంబిపూర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు....

# కొంపల్లి పురపాలక లో అక్రమ షెడ్లు నిర్మాణాలపై చర్యలేవి..?

### దూలపల్లి ఫాక్స్ సాగర్ బఫర్ లోని అనుమతి లేని అక్రమ షెడ్ల పై చర్యలు ఉండవా..?

### అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్న చేతివాటాలతో సరిపెడుతున్నట్లేనా..

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**


కొంపల్లి పురపాలక లో అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్న అధికారులు మాత్రం చేతి వాటాలతో సరిపెడుతున్నట్లేనా. భారీ స్థాయిలో ఏటువంటి అనుమతులు లేకుండా పన్నులకు ఎగనామం పెడుతూ దర్జాగా అక్రమ మార్గంలో భారీ షెడ్ లను నిర్మిస్తున్నా మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు, ఎప్పుడైనా పేపర్లలో వచ్చిన రెండు రోజులు



హడావుడి చేసి చేతులు దులుపుకుంట ున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.అక్రమ షెడ్లు నిర్మాణాలను పట్టించుకోని మున్సిపల్ అధికారులకు ముడుపులు అందుతున్నాయో అర్థం చేసుకోవచ్చు అధికారులు ముడుపులకే పరిమితం అవుతారా అక్రమ షెడ్ నిర్మాణాలను కూల్చివేస్తారా. వేచి చూడాలి, దూలపల్లి ఫాక్స్ సాగర్,స్టీల్ సిటీ తో పాటు కొంపల్లి మున్సిపాలిటీ లో ఇష్టాను సారంగా షెడ్లు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడడంలేదు

**ఛైర్మెన్ కనుసన్నల్లో అక్రమనిర్మాణాలు**

కొంపల్లి మున్సిపల్ ఛైర్మెన్ క్షనుసన్నల్లోనే అక్రమనిర్మాణాలు జరుగుతున్నాయి, మున్సిపల్ ఛైర్మెన్ కు ముడుపులు ముడితే అది అక్రమమైనా సక్రమే అవుతుందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి, ఇక్కడ మున్సిపల్ కమీషనర్ ఛైర్మెన్ చెప్పింది వింటూ ప్రేక్షక పాత్రపోసిస్తుండంతోనే అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి...



# గ్రీవెన్స్ ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాలి: బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, అక్షిత బ్యూరో:

గ్రీవెన్స్ (ప్రజావాణి ) కార్యక్రమం లో స్వీకరించిన ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాలని నేను బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాల్దియాప్రదాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ విభాగం 340 ఇంజనీరింగ్ 272 ఎలక్ట్రికల్ 124 ప్రాపర్టీ టాక్స్ 151 డి ఆర్ ఎఫ్ 45 పెన్షన్ 06 హార్టికల్చర్ 157 కుడా కు సంబంధించి 22 సెప్టిక్ ట్యాంక్ 05



వివిధ పథకాల గురించి 58 గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, ఫిర్యాదులు ఏ దశ లో ఉన్నాయో తెలుసుకోని పరిష్కరించాలని, కోర్టు కేసులు ఉంటే ఏ టి ఆర్ సమర్పించాలని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నావి వెంటనే పరిష్కరించాలని ఫిర్యాదు లో ఏమైనా సమస్యలు ఉంటే అక్కడే రాయాలని కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా..ఇంజనీరింగ్హెల్త్ సానిటేషన్..ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) .టౌన్ ప్లానింగ్.అన్ని కలిపి 154 ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు.

# పుస్తకాలను నిరంతరం అధ్యయనం చేస్తే పోటీ పరీక్షలలో సులువుగా రాణించవచ్చు

### -మైనారిటీ గురుకులాల ఆర్ఎల్ సి అరుణకుమారి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ప్రతి విద్యార్థి తమ పాఠ్యాంశాల కు చెందిన బోధనతో పాటు ఇతర అనేక అంశాలతో కూడిన పుస్తకాలను నిరంతరం అధ్యయనం చేయాలని అప్పుడే భవిష్యత్తులో జరిగే ఉన్నత స్థాయి పోటీ పరీక్షలు సులువుగా రాణించే అవకాశం ఉందని తెలంగాణ మైనారిటీ గురుకులాల ఆర్ ఎల్ సి ఎం జె అరుణకుమారి అన్నారు. ఖమ్మం లోని అజీజ్ గలిలో స్థానిక కార్యాలయంలో గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాల నందు చదివి గత సంవత్సరం పదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు (బాలికల) కొరకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. చదువు అంటే కేవలం పుస్తకాలలో ఉన్నది మాత్రమే కాదని సమాజం పట్ల అవగాహన పెంచుకుని అన్ని విషయాల పట్ల పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలన్నారు అంతేగాక మనం ఏదైతే చదువుకున్నామో దాన్ని నిజజీవితంలో ఉపయోగపడే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. సెల్ మోజులో పడి ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ లలో సమయం వృధా చేసుకుని జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదివిన 120 విద్యార్థినిలకు అభినందనలు తెలియజేసి జ్ఞాపికలు అందజేశారు.అతిథి గా పాల్గొన్న కమ్యూనిటీ మానిటరింగ్ ఆఫీసర్ వై రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సమయపాలన పాటిస్తూ చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ప్రతి విద్యార్థి దగ్గర ప్రతిభ ఉంటుందని దానిని బయటకు తీయాలని మీ వద్ద ప్రతిభ ఉంటే మిమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరని అన్నారు. విద్యార్థులు ఒక ప్రణాళికను తయారు చేసుకుని భవిష్యత్తును నిర్దేశించుకోవాలన్నారు. జిల్లాలో మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలో చదివిన విద్యార్థినిలకు ఇటువంటి



కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మరో అతిథిగా పాల్గొన్న జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ నైతిక ప్రవర్తన సామాజిక బాధ్యతతో పాటు నీతి నిజాయితీ వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని పట్టుదల ఉంటే మన కలలను సాకారం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా మాజీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్ జిఐఓ రీజినల్ ఆర్గనైజర్ హాఫ్స మహవీన్ ఖమ్మం పట్టణ సెక్రటరీ సీమా నాజినీన్ క్యాంపస్ ఆర్గనైజర్ షిఫ్రా దావా ఆర్గనైజర్ అస్కియ అసఫ్ సుమయ్యా సిరాజ్ హలీమ ఫతుహ షిఫా నాహియ ఫరీనా ఇతర సభ్యులు విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా. అక్రమనిర్మాణాల పై ప్రజావాణిలో ఫిర్యాదు..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కొంపల్లి పురపాలక పరిధి వెంకటేశ్వర కాలనీ లో నిబంధనలకు విరుద్ధంగా.అక్రమని ర్మాణాలపై వెంకటేశ్వర కాలనీ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు,ప్లాట్ నంబర్ 5,8,20బి,51,52 లలో నిబంధనలకు.విరుద్ధంగా.అనుమతులకు మించి అక్రమనిర్మాణాలు జరుగుతున్నట్లు ఫిర్యాదు చేశారు,ఈ సందర్భంగా కాలనీ సభ్యులు మాట్లాడుతూ అనుమతులకు మించి అక్రమనిర్మాణాలు చేపట్టడం కాలనీలో 15 ఫీట్ల వేడేల్పు రోడ్లు ఉండడం వల్ల డ్రైనేజీ,పార్కింగ్ సమస్య తలెత్తుతుందన్నారు,27-04-2024,07-06-2024,22-06-2024 నాడు మున్సిపల్ కమీషనర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు,అక్రమనిర్మాణాలు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో కాలనీ ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొనే అవకామం ఉందన్నారు,సమస్యను గుర్తించి పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిమ్మి దేవేందర్,కాలనీ అధ్యక్షుడు వాసు,ఉపాధ్యక్షుడు నెహ్రూ ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు...

# త్వరలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ లు అందిస్తాం: వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

అర్హులకు త్వరలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ లు అందిస్తామని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు



కలెక్టర్ రాధిక గుప్తాలతో కలిసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రెండు పడక గదుల నిజమైన అర్హులకు కేటాయింపు, వర్షాకాలంలో నగరం వరద ముంపు నివారణ కు చర్యలు,పలు పథకాల క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులైన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, పచ్చదనం, భద్రకాళి బండ్ పై వజ్రోత్సవ్, వన మహోత్సవ్, స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పురోగతి, కుడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనుల ప్రగతి, ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి కూలంకషంగా సమీక్షించారు.

# వద్దిరాజు రవిచంద్ర కు నామ శుభాకాంక్షలు

### -రాజ్యసభ లోపల బయట బాగా పోరాడారు
### -భవిష్యత్ లో మరింత చైతన్యవంతమైన పాత్ర
### -మాజీ లోక్ సభా పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆకాంక్ష

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నియమించడం పట్ల పార్టీ మాజీ లోక్ సభా పక్ష నేత మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి ఆయన్ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ ఆశీస్సులతో ఆయన ఇటీవలే రెండో సారి రాజ్య సభకు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమేనని బీసీ వర్గానికి చెందిన రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేతగా నియమించడం అభినందనీయమని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర విభజన సమస్యలు రాష్ట్రానికి రావాల్సిన నిధులు ప్రాజెక్టులు సాధనకు గతంలో లోక్ సభ నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించి క్రియా శీలక పాత్ర పోషించారని నామ పేర్కొన్నారు. రాజ్యసభ సభ లోపల బయట రాష్ట్ర సమస్య లపై విభిన్నమైన రీతిలో పోరా డిన నాయకుడని అందుకే తాను రెండోసారి కూడా ఆయన్ని రాజ్యసభ కు పంపిం చాలని కేసీఆర్ ను కోరడం జరిగిన సంగతిని గుర్తు చేశారు. భవిష్యత్ లో వద్దిరాజు రవి చంద్ర డిప్యూటీ లీడర్ గా మరిం త చైతన్యవంతమైన పాత్ర పోషిస్తారని నామ నాగేశ్వర రావు ఆకాంక్షించారు.

**రామచంద్రయ్య మృతికి నామ సంతాపం**

మణుగూరు ప్రాంతానికి చెందిన డోలు వాయిద్య జానపద కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వేరొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసి నివాళ్ళు ర్పించారు.జానపద కళల్లో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.వన దేవతల చరిత్రను ప్రజలకు వివరించడంలో ఆయన దిట్ట అని పేర్కొన్నారు. అంతరించిపోతున్న జానపద కళలను ఆయన కాపాడారని అన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కోరారు.



# రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ ను జిల్లా హాస్పిటల్ గా ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి

## - రెబ్బాస్ రాములు
## సిపిఐ జిల్లా నాయకులు
## - తెలంగాణ ఉద్యమకారులు
## రామన్నపేట

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి 1953-54 సంవత్సరంలో ఏర్పాటు చేశారు.నేటికి 75 సంవత్సరాలు పూర్తి నాడు హైదరాబాద్ స్టేట్ చౌటుప్పల్, గుండాల, మోత్కూర్,ఆత్మకూర్, చిట్యాల, నార్కట్ పల్లి,వలిగొండ,శాలిగౌరారం మండలాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని రామన్నపేటకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ప్రకటించింది.నాటినుండి ఎంతో మంది హాస్పిటల్ నుండి సేవలు తీసుకున్నారు. కానీ ప్రస్తుతం ఏరియా హాస్పిటల్ పేరు రికార్డుల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతున్నది.2006 - 07 కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలో రామన్నపేట,భువనగిరి హుజూర్నగర్, మిర్యాలగూడ, దేవరకొండ,నాగార్జునసాగర్ హాస్పిటల్ ను ఏరియా హాస్పిటల్ గా ప్రకటించి నాడు ముఖ్యమంత్రి రోశయ్య కాలంలో హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ గా అప్గ్రేడ్ చేసినారు.100 పడకల హాస్పిటల్ గా మారినది మిగతావి చేయలేదు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మిర్యాలగూడెం, నకరేకల్,దేవరకొండ, నాగార్జునసాగర్ ఏరియా హాస్పిటల్ గా అప్గ్రేడ్ చేశారు. 100 పడకల హాస్పిటల్ గా మారినవి కానీ రామన్నపేట హాస్పిటల్ పేరుకు ఏరియా హాస్పిటల్ రికార్డుల్లో మాత్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతున్నది. నాటి శాసనసభ్యులు ప్రయత్నాలు చేసినా ఏరియా హాస్పిటల్ గా మారలేదు.కొంతమంది ఉద్యమకారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేస్తున్న ఈటల రాజేందర్ కు వినతి పత్రం ఇచ్చారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావుకు వినతి పత్రం ఇచ్చారు.రామన్నపేట హాస్పిటల్లో 100 పడకల హాస్పిటల్ గా మార్చాలని కానీ వారు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండడం వలన ఈ ప్రాంత నాయకులకు వంద పడకల హాస్పిటల్ గా మారితే వచ్చే ప్రయోజనాల మీద అవగాహన లేక పోరాటం చేయడంలో వెనుకబడిపోయారని రామన్నపేట హాస్పిటల్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాన్పులు చేయడంలో మొదటి స్థానం తీసుకున్నది ప్రస్తుతం చౌటుప్పల్ ఏరియా హాస్పిటల్ గా అప్గ్రేడ్ అయినది కానీ రామన్నపేట సిహెచ్సిగా కొనసాగుతున్నది తక్షణమే వంద పడకల హాస్పిటల్ చేయాలి లేదా యాదాద్రి జిల్లాలో జిల్లా హాస్పిటల్ లేదు కావున రామన్నపేట హాస్పిటల్ ను జిల్లా హాస్పిటల్ గా మార్చాలి అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్స్ ని తక్షణమే నియమించాలి మార్మూల ప్రాంతమైన రామన్నపేటకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు నిత్యం వందల సంఖ్యలో ఈ హాస్పిటల్ కి వస్తారు అందరికీ అందుబాటులో ఉన్నది అన్ని విభాగాల డాక్టర్స్ సుమారు 24 మంది ఉండాలి తక్షణమే జనరల్ సర్జన్ న్యూరో సర్జన్ డెంటల్ డాక్టర్ ఈ ఎన్ టి డాక్టర్ ఆర్థోపెటిక్ డాక్టర్ స్కిన్ స్పెషలిస్ట్ జనరల్ ఫిజీషియన్ గైనకాలజిస్ట్ అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్స్ ని పూర్తిస్థాయిలో కావాలి గత పాలకులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన వినతి పత్రాలు లాగా మిలిగాయి కానీ రామన్నపేట ఏరియా హాస్పిటల్ గా అప్గ్రేడ్ కాలేదు తక్షణమే జిల్లా హాస్పిటల్ గా మార్చాలి రామన్నపేట హాస్పిటల్ జిల్లా హాస్పిటల్ గా మారుతందుకు మరోసారి ఉద్యమ పోరాటం తప్పదు అని తెలిపినారు జిల్లా హాస్పిటల్ అయ్యేంతవరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అంచలవారిగా ఉద్యమం చేపడతాం అని అన్నారు.










# కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ లోజగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం




శేరిలింగంపల్లి కంటెస్టడ్ ఎమ్మెల్యే,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్. సుబ్బు ఆధ్వరంలో ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ టెంపుల్ లో అన్నదానం నిర్వహించడం జరిగింది . కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవుడు చల్లని చూపు జగదీశ్వర్ గౌడ్ అన్న పై ఉండాలని ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని ప్రజా నాయకుడిగా సేవకుడిగా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని ప్రేమనగర్ వాసులు తెలిపారు , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# జగదీశ్వర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్

**కూకట్ పల్లి అక్షిత ప్రతినిధి.**

.శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ తన అనుచరులతో కలిసి నల్లగండ్ల లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన జన్మ దిన వేడుకలలో పాల్గొని శాలువా కప్పి సత్కరించి పుష్ప గుచ్ఛం ను అందించారు. రాజకీయాల్లో నిజాయితీ గల జగదీశ్వర్ గౌడ్ ముద్ర ను శేరిలింగంపల్లి ప్రజలు మర్చిపోలేరు అని అన్నారు. ఈ కార్యక్రమం లో కే. ప్రభాకర్ గౌడ్, సాయిగౌడ్, దోర్నాల రవి కుమార్, తాండ్ర రామచందర్ గౌడ్ లు పాల్గొన్నారు.



# మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బాధ్యత కీలకం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా, వెంకటరమణ





**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము లో జిల్లాలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి మూడు పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అందించవలసిన ధనుర్వాతా టీకా, ఐరన్ పోలిక్ యాసిడ్ గోళీలు వివిధ పరీక్షలు నిర్వహించి తగు సేవలు అంది అందించి వైద్యాధికారిచే పరీక్షలు నిర్వహించి వారిని మానసికంగా ప్రభుత్వ దావకానలో ప్రసవించేటట్లు వారి కుటుంబానికి, వారికి మానసికం గా సిద్ధం చేసి తల్లి బిడ్డల ఆరోగ్య బాగుండేటట్లు అవగాహన కల్పించాలని తెలిపినారు.ఎవరైనా ప్రభుత్వ దావకానలో ప్రసవాలు పొందినట్లయితే వారికి ఎం సి హెచ్ కిట్టు ఉచితంగా ఇవ్వబడునని తెలిపినారు. కొంతమంది అవగాహన లేకపోవడం వలన ప్రవేటు దావకానక వెళ్లి ఆర్థికంగా నష్టపోయి అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు చేయించుకోవడం మానివేయాలని కోరినారు.ప్రైవేటు ఆసుపత్రులు అనవసరమైన అబార్షన్లు ,సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహిస్తే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు .జిల్లాలో ప్రతి ప్రైవేటు హాస్పిటల్ ను రిజిస్ట్రేషన్ చేసుకొని నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని తెలుపుతూ, ఎవరైనా గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు.డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ జిల్లాలో అసంక్రమిత వ్యాధులు అధిక రక్తపోటు, మధుమేహాము, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన వ్యాధుల కొరకు 30 సంవత్సరాలు నిండిన వార ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం వారు అందించే ఉచిత సేవలను వినియోగించుకొని ఆర్థికంగా నష్టపోకుండా తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు.తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్లో ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేయించుకోవడం వలన వారికి ఉన్న వ్యాధులను సులభంగా గుర్తించడం జరుగుతుంది ,కాబట్టి ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకొని ఆరోగ్య తెలంగాణ దిశగా ముందుకు రావాలని కోరినారు. ప్రతి పీఎస్సీలో వైద్యాధికారులు అన్ని రకాల సేవలు అందించి ఉత్తమ ఆరోగ్య కేంద్రాలుగా నమోదు చేసుకోవడానికి ఎన్కాస్ వారు ప్రతి ప్రాధనలకు ముందు ఉండాలని కోరినారు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు నిరంతరం పర్యవేక్షించి వారికి అందించవలసిన సేవలను . ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి ఈ సంజీవిని ద్వారా, వెల్నెస్ ఆక్టివిటీస్ ద్వారా ,సేవలందిస్తూ ప్రభుత్వం అందించే ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరినారు. మానసికంగా సమస్యలతో బాధపడుతున్న వారికి మన మనకు సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ అందుబాటులో ఉన్నారు కాబట్టి వారి సేవలను ఉపయోగించుకోవాలని కోరినారు .

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వ డాక్టర్ గోపాలరావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ప్రకాష్ రెడ్డి సోమేశ్వర్ ఎన్ సి డి సూపర్వైజర్ మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# 'సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్' కై ఎస్రీ ఇండియా, ఐఐటీ తిరుపతి భాగస్వామ్యం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తిరుపతిలో భౌగోళిక సాంకేతికతలతో ఆవిష్కరణలు, అడ్వాన్స్ లెర్నింగ్ కోసం 'సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్' స్థాపించేందుకు జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) సాఫ్ట్‌వేర్, సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఎస్రీ ఇండియా, ఐఐటీ తిరుపతి నవవిష్కర్ ఐ-హబ్ ఫౌండేషన్ (ఐఐటీటీఎన్ఐఎఫ్) అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక సాఫ్ట్‌వేర్, వనరులు, నిపుణుల నేతృత్వంలోని యాక్సెస్‌ను అందించడం ద్వారా విద్యార్థులు, ఫ్యాకల్టీలు, స్టార్టప్‌లు, వర్కింగ్ ప్రొఫెషనల్స్‌లో భౌగోళిక ఆలోచనను ప్రోత్సహించడం, భౌగోళిక సాంకేతికతను నేర్చుకోవడం, పరిశోధన, అభివృద్ధి కోసం ఈ 'సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్' కేంద్రంగా పని చేస్తుంది. ఇంకా జీఐఎస్, ఏఐ/ఎంఎల్, డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, డొమైన్‌లలో కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌లు నిర్వహించనున్నారు. ఈ ప్రోగ్రామ్‌లు విద్యార్థులకు టెక్నాలజీలో తాజా ట్రెండ్‌లను అన్వేషించడంలో సహాయపడతాయి. సవాళ్లు పరిష్కారం, అన్వయించడం నేర్చుకుంటారు. తద్వారా భౌగోళిక రంగంలో ఆశాజనకమైన కెరీర్‌లకు సిద్ధంగా ఉంటారు. ఈ జ్ఞానం, నైపుణ్యం దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ సందర్భంగా ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కేవన్ సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటీ తిరుపతిలో ఈ సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్ స్థాపనకు ఎస్రీ ఇండియాతో భాగస్వామ్యం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సహకారం విద్యార్థులకు, స్టార్టప్‌లకు, పరిశ్రమ నిపుణులకు అత్యాధునిక భౌగోళికానికి అసమానమైన యాక్సెస్ అందిస్తుందన్నారు. సాంకేతికత, వనరులు ఆవిష్కరణలలో ముందంజలో ఉండడానికి, ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలు అభివృద్ధి చేయడానికి, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల ద్వారా పరిశ్రమ, విద్యాపర పరస్పర చర్యలను సులభతరం చేయడం ద్వారా గణనీయంగా దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్ మాట్లాడుతూ 'సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్' ద్వారా ఐఐటీ తిరుపతితో మా సహకారం తదుపరి తరం జియోస్పేషియల్ నిపుణులను ప్రోత్సహించే దిశగా ఉంటుందన్నారు. జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగం గత కొన్ని సంవత్సరాలుగా ట్రెండ్‌లో

IIT Tirupati
Navavishkār
I-Hub Foundation
National Mission on Interdisciplinary Cyber Physical Systems
NM-ICPS

ఉందన్నారు. ఉపగ్రహాలు, డ్రోన్‌ల వంటి భూ పరిశీలన వ్యవస్థల నుంచి జియోస్పేషియల్ డేటా లభ్యత, అధునాతన స్థాన-ఆధారిత విశ్లేషణల ఉపయోగం, జీఐఎస్, ఏఐ/ఎంఎల్ ఏకీకరణ, అధిక కంప్యూటింగ్ శక్తి వృద్ధికి కొన్ని కీలకమైన డ్రైవర్లు అన్నారు. ఈ భాగస్వామ్యం అత్యాధునిక జీఐఎస్ నైపుణ్యంతో విద్యార్థులు, నిపుణులను శక్తివంతం చేస్తుందన్నారు. విభిన్న రంగాలలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రతి పరిశ్రమలో డేటా విశ్లేషణ అనివార్యమైనందున, ఈ సెంటర్‌లో పొందిన జ్ఞానం, నైపుణ్యాలు అభ్యాసకులకు అనేక కెరీర్ అవకాశాలను అన్‌లాక్ చేస్తాయన్నారు.

esri India
THE SCIENCE OF WHERE

# మాఫియా చేతిలో దేశ విద్యా రంగం ..సిపిఐ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలనలో విద్యారంగం పూర్తిగా మాఫియా చేతుల్లోకి వెళ్లిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి సమావేశం ఎండి.అక్బర్ అధ్యక్షతన జరుగగా. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస రావు మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆందోళనలో పడిపోయారని అన్నారు. నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేసి రాష్ట్రాల పరిధిలోకి తేవాలని అన్నారు. విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతున్నదని అన్నారు. దేశ వ్యాప్తంగా నీట్, నెట్ పరీక్ష పేపర్ లు లీకైనా ప్రధాని నోరు మెదపడం లేదని అన్నారు. మరోవైపు నిత్యావసరాలు సహా పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులకు మోయలేని భారంగా మారిందని అన్నారు. నేడు కూరగాయల ధరలు కూడా రెక్కలు వచ్చాయని, ధరలు ఆకాశన్నంటినా నియంత్రణకై చర్యలు తీసుకోవడం లేదన్నారు. గడిచిన వారం,పది రోజులలోనే ధరలు అమాంతం పెరిగినా పాలకులు చోద్యం చూస్తున్నారని అన్నారు. పేదలు, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగినా కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని అన్నారు. పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని మండల కేంద్రాలలో ఈ ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, జిల్లా నాయకులు బుస్సా రవీందర్, అక్కపెల్లి రమేష్,గన్నారపు రమేష్,సంగి ఎలేందర్, గుండె బద్రి, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, చెన్నకేశవులు, ల్యాదెళ్ల శరత్,జన్ను రవి, రమేష్,సంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మునిపంపులలో ధ్వంసమైన రోడ్డును వెంటనే మరమత్తులు చేయాలి

## గ్రామ అంతర్గత రోడ్లపట్ల ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం సరికాదు

### సిపియం మండల కార్యదర్శి వెంకటేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



మునిపంపుల గ్రామంలో వర్షాలు,వాహనాల రాకపోకల మూలంగా ధ్వంసమై చెరువులను తలపిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డు గుంతలను వెంటనే పూడ్చాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వ అధికారులను కోరారు. సిపియం గ్రామ శాఖ ఆద్వర్యంలో గ్రామ ప్రజలతో పరిశీలన చేసి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆర్ ఆండ్ బి కార్యాలయంలో వినతిపత్రం అందించి అనంతరం మాట్లాడుతూ గ్రామంలో పలు చోట్ల రోడ్డు ధ్వంసమై రాకపోకలకు అంతరాయం కలుగుతూ గుంతల్లో పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చిన్న వర్షం పడితే చెరువును తలపిస్తున్నాయన్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన రహదారి గుంతలమయంగా మారితే కనీసం అధికారులు సమస్యను పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. సమస్యను ఏఈ దృష్టికి తీసుకువేలితే కాంట్రాక్టర్ డబ్బులు రాలేదని పనులు చెయడం లేదు అని నిర్లక్ష్యంగా సమాదానం చెబుతున్నా రని ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకుంటూ వీరేం బాద్యతతో వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. రోడ్లు అద్వానంగా మారి ప్రజలు ప్రమాదాలకు కారణమ వుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే రోడ్డు మరమత్తులు చెసి ప్రమాదంగా మారిన గుంతలను పూడ్చాలని అన్నారు. లేని పక్షంలో ఆర్ ఆండ్ బి కార్యాలయం ముందు గ్రామ ప్రజలతో దర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యురాలు జంపాల అండాలు,శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్,నాయకులు తాళ్ళపల్లి జితేందర్, తొలుపునూరి చంద్ర శేఖర్,జోగుల శ్రీనివాస్,ఉంద్రాతి నర్సింహ్మా, యండి మైనొద్దిన్,నోముల రమేష్,భూడిధ భిక్షం,మేడి బాషయ్య, గంటెపాక శివ కుమార్, ఆకుల శేఖర్,పోగుల ఉపేందర్, బొడ్డుపల్లి సంధ్య, మంగమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు...

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (71) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా నోటీసులు జారీ చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, అప్పటికప్పుడు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి అలసత్వం వహించరాదని, పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.మల్కాపూర్ గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన దేవరాజుల సరోజన, డీఆర్డీఓ శాఖకు సంబంధించి, గత నాలుగు నెలల నుంచి వితంతువు పింఛన్ రావట్లేదని, వెంటనే పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.తాటికొండ గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన కుంబోజు జయమ్మ, రెండు కాళ్ళు చతికిలబడిపోయి, నడవలేని స్థితిలో ఉన్నందున, డీఆర్డీఓ శాఖకు సంబంధించి సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసియున్నారు. కంచనపల్లి గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన గుత్తి శ్రీనివాస్, తన 26 గుంటల భూమి సాగు చేసుకుంటున్నందున కొత్త పట్టా పాసు పుస్తకం, రైతు బీమా, రైతు బంధు కోసం ఆర్డీఓ జనగామకు ఆర్జీ ద్వారా కోరారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన భూక్య విజయ, గుగులోత్ జ్యోతి, కిరాణా దుకాణానికి ట్రాకార్ కార్పొరేషన్ లోను కింద సబ్సిడి విడుదల చేయుట గురించి డీటీడీఓ (ట్రైబల్) శాఖకు సంబంధించి వినతిపత్రం సమర్పించనైనది.చౌడూరు గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన ఇనుముల నర్సయ్య, తన కొడుకు పేరు మీద కొనుగోలు చేసిన భూమికి తెలంగాణ పట్టా పాసు పుస్తకాలు ఇప్పించుట కొరకు దేవరుప్పుల తహసిల్దార్ కు దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిడబ్ల్యూఓ జయంతి, డిఏఓ వినోద్ కుమార్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# తెలంగాణకు మద్యానికి మంత్రి ఉంటాడు కానీ విద్యాశాఖకు మంత్రి లేదు- బీఎస్పీ అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతి కుమార్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నారు కానీ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యన్నికి నిదర్శనమని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతి కుమార్ అన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రంగా విమర్శిచింది కానీ ఆరు నెలలు గడిచినా విద్య శాఖకు మంత్రి లేకపోవడం దురదృష్టకరమన్నారు.పదేండ్లుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య పూర్తిగా ధ్వంసమైందని 6000వేలు పైగా పాఠశాలలు మూతపడ్డయని స్వయంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి నాడు ప్రతి పక్షంగా విమర్శించినప్పటికి అధికారంలోకి వచ్చినక వాటి పై ఏనాడూ దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పటి వరకు విద్య శాఖకు మంత్రిని కూడా నియమించకపోవడం అనేది విద్య వ్యవస్థ పట్ల ఉన్న డొల్లతనం స్పష్టం చేస్తుందన్నారు విద్య శాఖ మంత్రి లేక ప్రైవేటు, కార్పొరేట్ విద్య సంస్థల శక్తులు ఇష్టానుసారంగా విద్యార్థుల నుంచి ఆర్థిక దోపిడీ చేస్తున్నారని ఇది ఇలాగే కొనసాగితే పేద, బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా విద్య శాఖకు మంత్రి నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిల్లా ఫీజుల రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

## – కొడారి వెంకటేష్ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణ కోసం "జిల్లా ఫీజుల రెగ్యులేటరీ కమిటీ" ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే ను కోరారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, దీంతో తల్లిదండ్రులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఫీజుల నియంత్రణ కోసం జిల్లా లోని విద్యాశాఖాధికారి, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, జర్నలిస్టులు, మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో "జిల్లా ఫీజుల రెగ్యులేటరీ కమిటీ" ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.



# నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్ చేత విచారణ చేయించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నీట్ పరీక్ష లో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్ తో విచారణ జరిపించి, నీట్ పరీక్ష మళ్లీ తిరిగి తక్షణమే నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏ.ఐ.ఫ్ డీ ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రీ డిమాండ్ చేశారు.ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఏ ఐ ఫ్ డీ స్ జిల్లా నాయకులు పొలబోయినా రాజు, పిట్టల సాయి, బన్నీ, సృజిత్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి విద్యార్థి న్యాయం చేయాలి

**గురుకులం పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి**

**యుఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబాబు**

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

గురుకులం పాఠశాలలో అర్హులైన ప్రతి విద్యార్థి న్యాయం చేయాలని యుఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు అన్నారు.ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ హైదరాబాదులో మాసబ్ ట్యాంక్ సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో సెక్రెటరీ ని కలిసి, గురుకుల పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి సొంత జిల్లాకు ట్రాన్స్ఫర్ పెట్టుకున్న విద్యార్థికి వేగవంతంగా సొంత ప్రాంతములో ఉన్న గురికుల పాఠశాలకు ట్రాన్స్ఫర్ చేయాలని, ట్రాన్స్ఫర్ చేయకపోవడం వల్ల విద్యార్థులు మారుమూల గ్రామాల నుంచి మారుమూల తండాల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లడానికి ఇబ్బందులు గురవుతున్నారని వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులం పాఠశాలలో ప్రతి తరగతికి 20%అడ్మిషన్లు అధికంగా ఇవ్వాలని వారు అన్నారు. గురుకుల పాఠశాలకు హాస్టల్కు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల సమస్యలను తక్షణమే మధ్య శాఖ అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి విద్యార్థులకు వర్షాకాలం తన ఆరోగ్యం బారిన పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు బచ్చలి కైలాస్ నాగ సుధాకర్ శ్రీధర్ ప్రణయ్ భవన్ వినయ్ శ్రీకాంత్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం భవిష్య మెడికల్ అకాడమి ప్రభంజనం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

సోమవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ బెటర్ మెంట్ ఫలితాలలో ఖమ్మం నగరంలోని తమ విద్యార్థులు ఇంటర్మీడియట్ బైపిసి లో 440 మార్కులకు గాను 438 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించిన షేక్ సనా విధ్యార్దిని ను ఖమ్మం భవిష్య అకాడమీ డైరెక్టర్ బండి రామిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ అకాడమిలో సాధారణ విద్యార్థులు కూడా శ్రమించి అసాధారణ రీతిలో కృషి చేసి నూటికి నూరుశాతం రిజల్ట్ సాంధించారు.438, 436, 436, 435, 435, 133,432, 432, 431, 431, 430 వంటి అసాధారణ మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ బండి రామిరెడ్డి చైర్మన్ శ్రీలత జనరల్ మేనేజర్ వివిఎస్ఎస్ మూర్తి ప్రిన్సిపాల్ సుమలత మరియు అధ్యాపక బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్రావు రవీంద్రారెడ్డి కృష్ణవసాద్ నాగేశ్వరరావు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సేకరించిన భూములను ఇండ్ల స్థలాలకు కేటాయించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ మండలం లో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కొరకు భూములు కొనుగోలు చేసిందని నేటికి పంపిణీకి నోచుకోలేదని వెంటనే అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారము నాడు మండల గ్రీవెన్స్ డేలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నల్లగొండ జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను కేటాయించి మండల స్థాయిలో గ్రీవెన్స్ డే లు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు పేదల నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కారానికి నోచుకునే విధంగా ప్రయత్నం చేయాలని గతం లాగా బుట్ట దాఖలు చేయకూడదని అన్నారు. నల్లగొండ మండలంలో అప్పాజీపేట దోమలపల్లి అన్నారెడ్డి గూడెం రసూల్ పురం అన్నపర్తి జీకే అన్నారం ముశంపల్లి గ్రామాలతోపాటు ప్రభుత్వ భూములు ఉన్న అన్ని గ్రామాలలో పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. నల్లగొండ మండలం పెద్ద సూరారం పరిధిలో 540 సర్వే నెంబర్లు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అన్యాక్రాంతం కాకముందే పెద్ద సూరారం రామారం చందనపల్లి గ్రామాల ఇండ్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ దొండ కృష్ణారెడ్డి కొండ వెంకన్న బోల్లు రవీందర్ మల్లెబోయిన రామలింగయ్య కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకులాలు వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**





ప్రభుత్వ గురుకులాలు వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు ఆర్సిఓ లు వసతిగృహ గురుకులాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్ నిర్వహణపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత వసతి భోజన సదుపాయాల్లో ఎక్కడ లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. లోగడ మిగులు కిరాణా సరుకులు తీసి తాజా సరకులు వాడాలన్నారు.మెనూ ఖచ్చితంగా పాటించాలని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం కూరలు పండ్లు గుడ్లు అందజేయాలన్నారు.నాణ్యతా లోపాలను ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు.కలెక్టర్ అదనపు కలెక్టర్లు రాండం గా తనిఖీలు చేపడతారని నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష లో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి సంక్షేమ శాఖల ఆర్సీవోలు వసతిగృహాలు గురుకులాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో ఐ.ఎన్.టి.యు.సి ఘనవిజయం..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పరిధి డి.పోచంపల్లి సారెగూడెం లో ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ లో సోమవారం యూనియన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్మిక విభాగం బి ఆర్ ఎస్ కి వి.అభ్యర్థి కె.మల్లేష్ పై ఐ ఎన్ టి యు సి తరపున అధ్యక్షుడిగా ఫోటి చేసిన ఎం.రాము గౌడ్ ఘన విజయం సాధించారు.మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కి కంపెనీ సలహాదారులుగా.ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా శంకర్ తో పాటు పలువురు సభ్యులుగా రాము గౌడ్ ప్యానెల్ నుండి ఘన విజయాన్ని అందుకున్నారు.తమ విజయానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కి.కంపెనీఉద్యోగులకు, గ్రామ పెద్దలందరికీ ఎం.రాము గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.ఘన విజయం సాధించిన రాము గౌడ్ ప్యానల్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సదానందం గ్రామ పెద్దలు, కంపెనీ ఉద్యోగులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

